ప్రజాశక్తి
శనివారం 30 ఆగస్టు 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



'కోటంరెడ్డి' హత్యకు కుట్ర చేశారా..!

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి:నెల్లూరు రూరల్ ఎంఎల్ఏ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి హత్యకు కుట్ర చేశారనే ఓ వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఐదేళ్ల కాలంలో నెల్లూరు జిల్లా వ్యాప్తంగా రౌడీ షీటర్లకు సంబంధించి చర్చసాగుతోంది. జీవిత ఖైదీ అనుభవిస్తున్న శ్రీకాంత్ పెరోల్‌కు శ్రీధర్‌రెడ్డి లేఖ ఇచ్చారు. దీనిని ప్రభుత్వం రద్దు చేసింది. పెరోల్ వచ్చింది. ఈ కేసులో శ్రీధర్‌రెడ్డి ప్రమేయం పై చర్చ సాగుతోంది. ఈ నేపథ్యంలో శ్రీకాంత్‌కు స్నేహితులుగా ఉన్న కొందరు వ్యక్తులు ఐదేళ్ల నగరంలోని ఓ లాడ్జిలో సమావేశం నిర్వహించారు. ఫుల్‌గా మద్యం సేవించి మాట్లాడుతున్న వీడియో హల్ చల్ చేస్తుంది. శ్రీధర్‌రెడ్డిని చంపేస్తే డబ్బులే డబ్బులు అంటూ ఉన్న వీడియోతో టిడిపి నాయకుల్లో ఆందోళన నెలకొంది. గత ప్రభుత్వంలో ఇద్దరు గన్‌మ్యాన్లు ఉన్న శ్రీధర్‌రెడ్డికి అప్పట్లో ప్రభుత్వం గన్‌మ్యాన్లు రద్దు చేసింది, అప్పటి నుంచి శ్రీధర్‌రెడ్డి కార్లో ఒక్కరే తిరుగుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ వీడియోపై పోలీసులు నిఘా పెట్టారు. ఆయనకు గన్‌మ్యాన్లు మళ్లీ ఇవ్వడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలిసింది.

జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

-ఏపి కౌలు రైతు సంఘం జిల్లా కమిటీ డిమాండ్



నినాదాలు చేస్తున్న కౌలురైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు అధికార యంత్రాంగం చేపట్టాలని ఏపి కౌలు రైతు సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం ఏపి కౌలు రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏపి కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముత్యాల గురునాధం, తుళ్లూరు గోపాల్ మాట్లాడారు. జిల్లాలో వరికోతలు ముమ్మరంగా జరుగుతున్నాయని తెలిపారు. నేటి వరకు అధికార యంత్రాంగం రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడంతోపాటు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసే దిశగా ఆలోచన చేయకపోవడం దారుణమన్నారు. ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు కలిసి నిర్వహించిన ఐఎబి సమావేశంలో మూడు లక్షల యాభై వేల ఎకరాల సాగుకు నీరు అందించగలమని, రైతులు వరినాట్లు వేసుకోవాలని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు ఇచ్చిన హామీల మేరకు పేద రైతులు, కౌలు రైతులు తమ కష్టంతో వరి నాట్లు వేశారన్నారు. ఈసీజన్‌లో దాదాపు 10 లక్షల పుట్ల ధాన్యం మార్కెట్‌లోకి రాబోతున్నప్పటికీ, కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని చెప్పడం బాధాకరమన్నారు. జిల్లా అధికార యంత్రాంగం చర్యలు మిల్లర్లకు మేలు చేసే విధంగా ఉందని, రైతులకు ఏ మాత్రము లాభం చేకూరే విధంగా లేదన్నారు. ఇది కొనసాగితే, జిల్లాలో రైతులు, కౌలు రైతుల ఆత్మహత్యలకు పాల్పడాల్సి వస్తుందన్నారు. అదే జరిగితే అందుకు ప్రభుత్వం బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. రైతు పక్షపాతిగా చెప్పుకునే ప్రభుత్వం ఇది మంచి పద్ధతి కాదన్నారు. కనుక త్వరగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, రైతుల పంటకు మద్దతు ధర అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనిపక్షంలో రైతులు, కౌలు రైతులను సమీకరించి పెద్ద ఉద్యమం చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం సీనియర్ నాయకులు పొట్టేపాళెం చంద్రమౌళి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.పుల్లయ్య, మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు, సిపిఎం రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్, పుడిపెద్ది జనార్దన్, కందారపు శేషయ్య పలువురు రైతులు పాల్గొన్నారు.

మహిళలను మోసగించిన కూటమి.

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్: కూటమి ప్రభుత్వం మహిళలను నమ్మించి మోసం చేసిందని వైసిపి మహిళా విభాగం అధ్యక్షురాలు వరుద కళ్యాణి వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజతలు ఆరోపించారు. శుక్రవారం నెల్లూరులో వైఎస్ఆర్ సీపీ మహిళా విభాగం జోనల్ సమావేశం నిర్వహి ంచారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ముగ్గురు మహిళా మంత్రులు ఉన్నప్పటికీ వారు అవినీతిలో పోటీపడుతున్నారని మహిళల రక్షణ గురించి కనీస బాధ్యత ఈ ప్రభుత్వానికి లేదని వారు అన్నారు.

కార్పొరేషన్ దుకాణం సీజ్

ప్రజాశక్తి- నెల్లూరు కార్పొరేషన్:నెల్లూరు నగరపాలక సంస్థ సుబేదార్ పేట ప్రాంతంలోని మున్సిపల్ ఎన్.సి బిల్డింగ్ షాపింగ్ కాంప్లెక్స్ లోని షాప్ నెంబర్ 10 నిర్వాహకులు 2017 వ సంవత్సరం నుంచి రూ 17,84,754/- అద్దె బకాయిలు ఉన్నారని రెవెన్యూ ఇన్స్పెక్టర్ కిరణ్ తెలిపారు. నగరపాలక సంస్థకు బాడుగ చెల్లించకుండా ఉన్నందున చాలాసార్లు నోటీసులు జారీచేశా మన్నారు. షాపు నిర్వాహకులు స్పందించక పోవడంతో, నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశాల మేరకు, నిర్వాహకులను మొండి బకాయిలుగా పరిగణించి రెవెన్యూ ఇన్స్పెక్టర్ సి.వి.ఎస్ కిరణ్ ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బందితో కలిసి 10 వ నెంబర్ గల షాపును సీజ్ చేశారు.కార్యక్రమంలో వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శి దొరబాబు, అడ్మిన్ అసిస్టెంట్లు జాకీర్, నవీన్ పాల్గొన్నారు.

ఆఫీసర్‌కు సన్మానం

ప్రజాశక్తి-నెల్లూరు :ఏఎన్ఎం నుండి డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్‌గా ఉద్యోగోన్నతి పొందిన కుమారి ఎల్. విజయలక్ష్మి ని ఏపీ రాష్ట్ర డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్స్ అసోసియేషన్ - అమరావతి రాష్ట్ర జనరల్ సెక్రటరీ చేజర్ల సుధాకర్ రావు ,జిల్లా కార్యవర్గ సభ్యులు ఘనంగా అభినందించారు. శుక్రవారం వనంతోపు సెంటర్లో ప్రైవేట్ భవనంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్స్- అమరావతి అసోసియేషన్ సమావేశం నిర్వహించారు.

గణేష్ విగ్రహాన్ని సందర్శించిన మాజీ ఉప రాష్ట్రపతి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :నెల్లూరు:గాంధీ బొమ్మ శివాజీ సెంటర్‌లో ఏర్పాటు చేసిన గణేశ్ ప్రతిమను మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విఘ్నేశ్వరుని ఆశీర్వాదాలు తీసుకుని, మీడియాతో మాట్లాడుతూ గణేశ్ ఉత్సవాల ప్రాధాన్యాన్ని వివరించారు

"కాకాణి" "పర్వత రెడ్డి" హౌస్ అరెస్ట్..!

మాట్లాడుతున్న మాజీ మంత్రి కాకాణి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి:వైసిపి నాయకులు కావలి మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించేందుకు పిలుపు నిచ్చారు. స్థానిక ఎంఎల్ఏ కావ్య కృష్ణారెడ్డి, మాజీ ఎంఎల్ఏ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిల మధ్య వివాదం జరుగుతోంది. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఎంఎల్‌సి చంద్రశేఖర్‌రెడ్డిని హౌస్ అరెస్ట్ చేశారు. పొదలకూరు రోడ్డులోని కాకాణి నివాసానికి వెళ్లిన పోలీసులు నోటీసులు జారీ చేశారు. భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కావలికి వెళ్లడానికి లేదని చెప్పారు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావడంతో కొద్ది సేపు ఉద్రిత నెలకొంది. స్థానిక చిల్డ్రన్ పార్కు వద్ద ఎంఎల్‌సి చంద్రశేఖర్‌రెడ్డి నివాసానికి చేరుకున్న పోలీసులు అయనను హౌస్ అరెస్ట్ చేశారు. పెద్ద ఎత్తున చేరుకున్న కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కాకాణి, పర్వతరెడ్డి మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి.. ప్రతిపక్ష వైసిపి నేతలు, కార్యకర్తలపై.. అక్రమ కేసులు బనాయిస్తూ.. వారిని జైల్లో నిర్బంధించి రాక్షస ఆనందం పొందుతుందన్నారు. కూటమి ప్రభుత్వ దుర్మార్గ పాలనతో ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం బతికుందా..లేదా అన్న సందేహం ప్రతి ఒక్కరిలో కలుగుతుందన్నారు. కావలిలో అధికార పార్టీ చేస్తున్న.. అక్రమాలను బయటపెట్టేలా.. కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ప్రయత్నిస్తే.. వారిపై అత్యాయత్నం కేసు నమోదు చేయడం దారుణం అన్నారు. రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కుటుంబాన్ని.. పరామర్శించి.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు భరోసా నింపేందుకు ఈరోజు కావలి వెళ్తుంటే.. పోలీసులు మమ్మల్ని అడ్డుకునే ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు

సమష్టి కృషితోనే తెలుగు భాషాభివృద్ధికి మార్గం

ప్రజాశక్తి-నెల్లూరు:తెలుగు భాష ఆధునికీకరణను ప్రోత్సహిస్తూ భవిష్యత్తు తరాలకు మాతృభాష మాధుర్యాన్ని చేరువ చేయడం కోసం సృజనాత్మక మార్గాలను అన్వేషించాలని పిలుపునిచ్చారు. వాడుక భాష వ్యాప్తికి మార్గదర్శకుడైన గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని స్థానిక టౌన్ హాల్‌లో నిర్వహించిన "తెలుగు భాష ఉత్సవాలు"లో భారతదేశ పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిడుగు వారి చిత్రపటానికి నివాళులు అర్పించి, కార్యక్రమ నిర్వాహకులను అభినందించారు. తెలుగు భాష విశిష్టతను కేవలం గర్వించకుండా, భవితరాలకు భాషా మాధుర్యాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పద్మశ్రీ పురస్కార గ్రహీత ఆచార్య కొలకలూరి ఇనాక్, ప్రసారభారతి విశ్రాత అదనపు డైరెక్టర్ జనరర్ డాక్టరు. రేవూరు అనంత పద్మనాభరావు, సేవ సంస్థ అధ్యక్షులు కంచర్ల సుబ్బానాయుడు సహా పలువురు తెలుగు సాహితీవేత్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యల పరిష్కార వేదిక

ప్రజాశక్తి-నెల్లూరు సంక్షేమం: గిరిజనుల రెవెన్యూ సమస్యలను ఏ ఇతర సమస్యలనైనా పరిష్కరించడానికి పరిష్కార వేదిక ఏర్పాటు చేశామని ప్రాజెక్టు డైరెక్టర్ బి.మల్లికార్జున రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఓ ఆనంద్ ఉత్తర్వుల మేరకు సెప్టెంబర్ 6 తేదీన రెవెన్యూ డివిజన్లో వేదికలను ఏర్పాటు చేశామన్నారు. జూన్ 25 తేదీన గిరిజన మహిళల సంక్షేమం మరియు శిశు సంక్షేమం మంత్రి గుమ్మడి సంధ్యారాణి నెల్లూరు జిల్లాలో సందర్శించారని చెప్పారు. ప్రతివారమూ వారి సమీక్ష నివేదికను అక్టోబర్ 5 తేదీ లోపల సమర్పించాలని తెలిపారు.

అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం కోసం నిరంతర పోరాటం

మాట్లాడుతున్న కాయం శ్రీనివాసులు

ప్రజాశక్తి-నెల్లూరు:చింతారెడ్డి పాళెం క్రాస్ రోడ్డు సమీపంలోని జాతీయ రహదారిపై చోటు చేసుకుంటున్న రోడ్డు ప్రమాదాల నివారణకు అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం కోసం చేసే వరకు నిరంతరం పోరాటం చేయాలని స్థానిక ప్రజలు, ప్రజాసంఘాల నాయకులు తీర్మానించారు. నగర ముఖద్వారమైన చింతారెడ్డి పాళెం ప్రాంతంలోని జాతీయ రహదారి ప్రాంతంలో రోడ్డు ప్రమాదాల నివారణకు , ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ప్రభుత్వం వెంటనే స్పందించి అండర్ పాస్ బ్రిడ్జిని నిర్మించాలని డిమాండ్ చేస్తూ 16వ డివిజన్ సిపిఎం శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం చిల్డ్రన్స్ పార్కు ప్రాంతంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, 16వ డివిజన్ సిపిఎం శాఖ ఇన్‌ఛార్జి, నగర కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు కాయం శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో బిఎస్ఎన్ఎల్ విశ్రాంత ఉద్యోగులు సుధాకర్, అడిషనల్ ఎస్‌పి రాంబాబు, కొట్టే రామమూర్తి, నారాయణస్వామి, పి.రవికుమార్, ఎస్.మధుసూదన్‌రెడ్డి, సంపూర్ణమ్మ, శ్రీనివాసుల కాలనీ వాసులు పాల్గొని అండర్ పాస్ బ్రిడ్జి సాధన కోసం పలు తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు అందరూ కలిసి ప్రభుత్వాన్ని నిలదీయాలని, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు మెరుగుపరచాలని, 12 సంవత్సరాల క్రితం వంపిని డిపిఆర్ గురించి స్పష్టత రావాలని కోరారు. రాత్రి 10 నుంచి ఉదయం 6 గంటల వరకు మాత్రమే లారీల ప్రయాణం అనుమతించాలని నిర్ణయం తీసుకున్నారు. సమస్య పరిష్కారానికి సంతకాలు సేకరించి అధికారులకు అందజేశారు.

అల్జీమర్స్ - డిమెన్షియాపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు: డిమెన్షియా ఒకే వ్యాధి కాదని, ఇది జ్ఞాపకశక్తి, ఆలోచన, భాష, ప్రవర్తన, రోజువారీ పనులను నిర్వహించే సామర్థ్యంలో తగ్గుదల కలిగించే సమస్యల సమూహమని, అందులో అల్జీమర్స్, వాస్కులర్ డిమెన్షియా, లెవీ బాడీ డిమెన్షియా వంటి రకాలు ఉన్నాయని మెడికవర్ వైద్యశాల న్యూరాలజిస్టు డాక్టరు దీక్షాంతి నారాయణ్ అన్నారు. శుక్రవారం మెడికవర్ వైద్యశాలలో అల్జీమర్స్ - డిమెన్షియా పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వయసు పెరిగేకొద్దీ జ్ఞాపకశక్తి మందగించడం సహజమే అన్నారు. కొన్ని సందర్భాల్లో డిమెన్షియా అనే సమస్యకు దారితీస్తుందన్నారు. సమాజంలో అనేక మంది డిమెన్షియా, అల్జీమర్స్ ఒకటే అని భావిస్తారని, కానీ వాస్తవానికి డిమెన్షియా అనేది మెదడు పనితీరులో క్షీణతను సూచించే సాధారణ పదం. అల్జీమర్స్ మాత్రం డిమెన్షియాకు ప్రధాన కారణం, 60-80 శాతం కేసుల్లో అల్జీమర్స్ వల్లే డిమెన్షియా సమస్య ఏర్పడుతుందన్నారు. ప్రారంభ దశలోనే లక్షణాలను గుర్తించి చికిత్స తీసుకోవడం ద్వారా రోగులు మెరుగైన జీవన నాణ్యతను పొందవచ్చున్నారు.

కరేడు, పొట్టేనుకుంట,ఉప్పరపాళెంలలో సర్వే ఆపాలి



ప్రజాశక్తి - ఉలవపాడు:కరేడు గ్రామంలోని భూసేకరణలో భాగంగా ఉప్పరపాలెం, పొట్టేను కుంట ఎస్‌సి, ఎస్‌టి కాలనీలలో సచివాలయం ఉద్యోగులు నిబంధనలకు విరుద్ధంగా ఎస్టిమేషన్ వేసి, మీకు డబ్బులు వేస్తామని ప్రజల అభిష్టానికి భిన్నంగా, బలవంతంగా ఆధార్ కార్డులను, బ్యాంక్ ఎకౌంట్ లనూ తీసుకొని, నీకు డబ్బులు వేస్తామని ఆశ చూపటం హేయమైన చర్య అని కరేడు భూ సేకరణ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు మిరియం. శ్రీనువాసులు పేర్కొన్నారు. ఉప్పరపాలెంలో పొట్టేను గుంటలో ప్రజలందరూ పనికి వెళ్లిన సందర్భంలో, ఎవరూలేని సమయంలో అధికారులు అదనుగా చూసుకొని, ఇంటిదగ్గర ముసలి వాళ్ళు, పిల్లలు ఉన్న, వారికి సరైన సమాచారం చెప్పకుండా, అందరూ సర్టిఫికెట్లు ఇస్తున్నారు అని సాకుగా చెప్పి మభ్యపెట్టి ,వారి ఆధారాలను తీసుకోవడం సరికాదన్నారు. తక్షణమే సచివాలయం అధికారులు ఈ పద్ధతి మానుకోవాలని హెచ్చరించారు.

ఎంఎంసి చైర్మన్, సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం

ప్రజాశక్తి-నెల్లూరు కార్పొరేషన్:నెల్లూరు జిల్లా అగ్రికల్చర్ మార్కెటింగ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం నెల్లూరు మాగుంట లేఅవుట్ లోని పిచ్చిరెడ్డి కళ్యాణమండపంలో జరిగింది. ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పురపాలక పట్టణాభివద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ పాల్గొన్నారు. మంత్రితో పాటు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మెన్ అబ్దుల్ అజీజ్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టీడీపీ నాయకులు విజయ భాస్కర్ రెడ్డి,కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, జనసేన నాయకులు పావుజెన్ని చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు.

అధికారులతో సమీక్ష

ప్రజాశక్తి- నెల్లూరు కార్పొరేషన్:నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఎమ్మెల్యేలు, నుడా, కార్పొరేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పలు శాఖల విభాగాధిపతులతో కీలక అంశాలపై మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలపై విచారణ చేసి నివేదిక సిద్ధం చేయమని మంత్రి ఆదేశించారు. సమావేశంలో కలెక్టర్ ఆనంద్, జేసీ కార్తీక్, ఆర్డీవో అనూష, కమిషనర్ నందన్, కందుకూరు సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కావ్య క్రిష్ణా రెడ్డి, ఇంటూరి నాగేశ్వర రావు, నుడా ఛైర్మెన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, రూరల్ టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

రైతులకు అండగా ఎర్రజెండా

ప్రజాశక్తి-సైదాపురం: మండలం మొలకల పూండ్ల రెవెన్యూ పరిధిలో గల సర్వే నెంబర్ 500 2%ఎ1,500 2ఎ2,500 2ఎ3, సర్వే నెంబర్ లో నక్కిన బోయిన వెంకటేశ్వర్లు,మల్లారపు చిన్న పెంచలయ్య, వరికూటి శంకరయ్య, కి సంబంధించిన పొలంలో ముగ్గురు రైతులు గత 15 సంవత్సరముల నుండి వర్షాధార పంటలు వేసుకొని జీవనం సాగిస్తున్నారు. బాధితులు తెలిపిన వివరాల మేరకు.. గత వారం నుండి ముగ్గురు రైతులు ఉమ్మడిగా సదరు భూమికి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకుని నిమ్మ చెట్లు సాగు చేసుకుంటుండగా సైదాపురం పోలీసులు వచ్చి సాగు చేసుకుంటున్నా రైతులను సదరు భూమిపై కర్లంపూడి హరిప్రసాద్, అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. మీ వద్ద ఉన్న పత్రాలను తీసుకొని స్టేషనకి రావాలని తెలిపారు. రైతులు స్టేషన్ కి వెళ్లి రైతులు వద్ద ఉన్న వన్ బి, అడంగల్, పట్టా పాసు పుస్తకాలను పోలీసులకు ఇచ్చారు. పోలీసులు సైదాపురం తహశీల్దార్‌కు తెలపగా ఆయన రైతులతో మాట్లాడి సదరు భూమి సాగులో ఉన్న రైతులకు సంబంధించినదని నిర్ణయించారు. అంతటితో సద్దుమణిగిన వ్యవహారం శుక్రవారం మళ్లీ ముగ్గురు రైతులను పోలీసులు పట్టా పాస్ పుస్తకాలు వన్ బి, అడంగల్, తీసుకురావాలని తెలిపారు. రైతులు జిల్లా సిపిఎం నాయకులు అల్లాడి గోపాల్, శ్రీనివాసులకు, తెలియజేశారు,.రైతులను సాగు చేసుకోనివ్వకుండా అడ్డుపడటం విరమించుకోకపోతే ఆందోళన చేసి రైతులకు న్యాయం చేస్తామని సిపిఎం రైతులకు అండగా ఉంటుందని హెచ్చరించారు

పోలీసులతో మాట్లాడుతున్న దృశ్యం

వివిధ కంపెనీల్లో ఉద్యోగాలు సాధించారు..

. **ప్రజాశక్తి-కందుకూరు:**కందుకూరు టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం జాబ్ మేళా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. రవికుమార్ మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థిని విద్యార్థుల అభివృద్ధి కోసం అనేక కోర్సులు ఉన్నాయని, వాటిని విద్యార్థులకు మెరుగ్గా బోధించే అనుభవం గల సిబ్బంది కూడా ఉన్నారని తెలియజేశారు. ఉద్యోగాలు అందరూ కూడా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సహకారంతో ఏర్పాటు చేయబడిన ఈ జాబ్ మేళా ను వినియోగించుకొని ఉపాధి అవకాశాలు పొందాలని కోరారు. ప్రతి ఒక్కరూ తమ అకాడమిక్ డిగ్రీ తో పాటు ఏదొక ప్రత్యేక నైపుణ్యాన్ని అలవర్చుకుంటేనే ఈ పోటీ ప్రపంచంలో ముందుంటారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. నెల్లూరు జిల్లా నైపుణ్య అభివద్ధి సంస్థ డిప్యూటీ ఆఫీసర్ ఓ. జనార్దన్ , సీడ్ ఆప్ ట్రైనర్ సిహెచ్. శ్రీనివాస రావు ఈ సందర్భంగా ఉద్యోగాలు పలు సూచనలు చేశారు. ఎమ్మెల్యే ఇంటూ నాగేశ్వరావు, కళాశాల జవహర్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ జాబ్ మేళాలో మొత్తం 268 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. వీరిలో 126 మంది వివిధ కంపెనీలకు ఎంపికయ్యారు. 32 మంది షార్ట్ లిస్ట్ అయ్యారు. మొత్తం 158 నిరుద్యోగులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల ఐక్యువేసి కోఆర్డినేటర్ డాక్టర్ పి. రాజగోపాల్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏడుకొండల నరేంద్ర, డాక్టర్ కే సుజాత, డాక్టర్ ఎన్వి శ్రీహరి, డాక్టర్ ఎన్ తిరుపతి స్వామి తదితరులు పాల్గొన్నారు.

నియామకపత్రాలు అందజేస్తున్న దృశ్యం

ఐటి విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా మాల్యాద్రి

ప్రజాశక్తి - లింగసముద్రం:నెల్లూరు జిల్లా వైసిపి ఐటీ విభాగం కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా లింగసముద్రం పంచాయతీ పరిధిలోని జంపాల వారి పాలెం వైసిపి నాయకులు మట్టే మాల్యాద్రిని ఎన్నుకున్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి లింగసముద్రంలో పార్టీ నిర్మాణంలోనూ,పార్టీ అభివృద్ధిలోనూ కృషి చేసినందుకు గాను సరైన గౌరవం దక్కిందన్నారు.వైసిపి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నెల్లూరు జిల్లా ఐటీ విభాగ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమించినందుకు నియోజకవర్గం ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.జిల్లా కమిటీలో స్థానం కల్పించేందుకు సంహరించిన వైసిపి మండల కన్వీనర్ నోటి వెంకటేశ్వరరెడ్డి, ఎంపీపీ పెన్నా కష్ణయ్య, నియోజకవర్గం వైస్సార్సీపీ టియూసి అధ్యక్షులు మట్టే వేణుగోపాల్, పార్టీ సీనియర్ నాయకులు పిచ్చపాటి తిరుపతిరెడ్డి కి, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ షఫీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

అవార్డు అందజేత

ప్రజాశక్తి-కందుకూరు:పారాచూట్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సంస్థ వారు మధర్ థెరిస్సా జయంతి సందర్భంగా పలు రాష్ట్రాలలో నిస్వార్థంగా సమాజానికి సేవలు అందిస్తున్న స్వచ్ఛంద సేవకులను గుర్తించి వారిని నేషనల్ సర్వీస్ రత్న అవార్డు 2025 కి ఎంపిక చేసి వారికి ప్రశంసా పత్రాలు అందజేస్తున్నారు. కందుకూరు పట్టణానికి చెందిన శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీలో యాక్టీవ్ గా సేవలను అందిస్తున్న సభ్యులు కోట వెంకటేశ్వర్లు,గుర్రం చిన్న అల్లూ రయ్య, ఇన్నమూరి శ్రీనివాసులు,గోనుగుంట వేణుగోపాల రావులను ఈ అవార్డుకు ఎంపిక చేసి వారికి ప్రశంసాపత్రాలు పంపించారు.సొసైటీ అధ్యక్షులు సేవారత్న రవ్వా శ్రీనివాసులు ,సెక్రటరీ పబ్బిశెట్టి వెంకట సురేష్‌లు వారిని సన్మానించి అవార్డులను అందజేశారు.

జాతీయ క్రీడా దినోత్సవాలు

ప్రజాశక్తి-కందుకూరు:బాయ్స్ హై స్కూల్ లో తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి, జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. నరసింహమూర్తి అధ్యక్షత వహించి మాట్లాడారు. గిడుగు రామ్మూర్తి పంతులు తెలుగు భాష సరళీకరణకు చేసిన కృషిని, మేజర్ ధ్యాన్ చంద్ భారత హాకీకి అందించిన సేవలను కొనియాడారు. స్టాఫ్ సెక్రటరీ చిత్తారు వెంకటేశ్వర్లు, శ్రీ గుడ్లూరు వెంకటేశ్వర కూడా తెలుగు భాష అభివృద్ధికి జరిగిన కృషిని ప్రస్తావించారు.

ఎంఎల్ఎను కలిసిన కమిటీ సభ్యులు

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలో నూతనంగా వెల్డింగ్ డిజైన్ వర్కర్స్ యూనియన్ ఏర్పాటు చేశారు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావును శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి వారి సమస్యలను వివరించారు. సెప్టెంబర్ 2వ తేదీ మంగళవారం ఉదయం 11 గంటలకు ఇస్లాంపేట షాదీఖానాలో జరిగే యూనియన్ ఫంక్షన్ కి ఎమ్మెల్యేను వారు ఆహ్వానించారు.

గౌరవ వేతనాలు విడుదల చేయాలి

మాట్లాడుతున్న అవాజ్ నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు:ఇమామ్, మౌజన్ ల గౌరవ వేతనాలు విడుదల చేయాలని ఆవాజ్ జిల్లా కమిటీ కార్యదర్శి షేక్ రషీద్ డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని డాక్టర్ రామచంద్ర రెడ్డి భవన్‌లో జిల్లా ఆవాజ్ కమిటీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ మాట్లాడుతూ ఆదాయం తక్కువ ఉన్న మసీదుల్లో పనిచేస్తున్న ఇమామ్, మౌజనులకు ప్రతి నెలా గౌరవ వేతనం ఇచ్చే విధంగా ఎన్నికలకు ముందు టిడిపి హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. తమ మేనిఫెస్టోలో మైనారిటీ సబ్సిడీ లోన్లు, 50 సంవత్సరాలకే ఫించన్లు, ఇమామ్, మౌజన్ లకు గౌరవ వేతనాల గురించి ఉందని తెలిపారు. పెండింగ్ గౌరవ వేతనాలు విడుదల చేయాలని ఆవాజ్ జిల్లా కమిటీతగా కోరుతున్నామన్నారు. సమావేశంలో ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు షేక్ రియాజ్, సయ్యద్ అన్వర్, సయ్యద్ రవూఫ్, నగర కమిటీ సభ్యులు షేక్ సమీవుల్లా లు పాల్గొన్నారు.

కారుణ్య నియామకం

ప్రజాశక్తి-నెల్లూరు కార్పొరేషన్ :నెల్లూరు నగర పాలక సంస్థలో పబ్లిక్ హెల్త్ విభాగం మేస్త్రీగా విధులు నిర్వహిస్తూ మరణించిన కె. సుబ్రమణ్యం కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించే దిశగా కారుణ్య నియామకం ద్వారా అతని కుమారుడు కె. భానుదర్ కు అటెండర్ గా విధులను కేటాయిస్తూ కమిషనర్ వై.ఓ నందన్ ఉత్తర్వులు జారీ చేశారు. కార్పొరేషన్ కార్యాలయం కమిషనర్ ఛాంబర్ లో కారుణ్య నియామకం పత్రాలను అందచేశారు. విధుల నిర్వహణలో క్రమశిక్షణ ప్రదర్శిస్తూ, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ నరేంద్ర, మేనేజర్ రాజేశ్వరి పాల్గొన్నారు.

నగర ప్రజలకు సురక్షిత నీరు

ప్రజాశక్తి-నెల్లూరు కార్పొరేషన్:నెల్లూరు నగర పరిధిలోని 14వ డివిజన్ జగదీష్ నగర్ పార్క్ వద్ద అదాని ఫౌండేషన్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ సుజల సురక్షిత తాగునీటి పథకాన్ని మంత్రి నారాయణ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ 2014-2019 ఏడాదిలోనే ఆరు మదర్ ప్లాంట్లు, 60 చిన్న ప్లాంట్ల ఏర్పాటుకు రెండు కోట్ల రూపాయలు ఖర్చు చేశామన్నారు. నగరవాసులకు ఆరు లక్షల లీటర్లను అందజేసే విధంగా పనులు ప్రారంభించామని తెలిపారు. ఆ క్రమంలోనే నెల్లూరు నగరంలో ఆగిపోయిన పనులు తిరిగి ప్రారంభించి నగర పరిధిలో మూడు మదర్ ప్లాంట్లు, 60 చిన్న ప్లాంట్ల ద్వారా ఒక్కొక్క ప్లాంట్ నుండి ఒక లక్ష లీటర్ల నీటిని రూపాయలకే 20 లీటర్లు అందించే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. 60 చిన్న ప్లాంట్ల విషయంలో పది ప్లాంట్లు ప్రారంభించగా మరి నాలుగు ప్యాంటు రెడీగా ఉన్నాయని మరో 20 ప్లాంట్లు ప్రాసెస్ లో ఉన్నాయని తెలిపారు.కార్యక్రమంలో కమిషనర్ నందన్ తో పాటు డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు

అవినీతిపై విజిలెన్స్ ఎంక్వైరీ చేయాలి

ప్రజాశక్తి-కందుకూరు:నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన నెల్లూరు అభివద్ధి సమీక్షా సమావేశంలో పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసరెడ్డి, జిల్లా శాసనసభ్యులు ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జరిగిన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కందుకూరు నియోజకవర్గంలో జరిగిన అవినీతిపై విజిలెన్స్ ఎంక్వైరీ వేయాలని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రివర్యులు పొంగూరు నారాయణని కోరినట్లు ఎమ్మెల్యే ఇంటూరి తెలిపారు.గత ప్రభుత్వంలో కందుకూరు పట్టణంలోని ఎంఐజి లేఅవుట్,జగనన్న కాలనీల భూ సేకరణ, మట్టి తోలకాలలో భారీ అవినీతి జరిగిందని మంత్రివర్యులు వారికి తెలియజేసి దానికి కారణమైన అవినీతి కాంట్రాక్టర్ల చట్టపరమైన చర్యలు తీసుకోవాలి కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు.తక్కువ ఖర్చుచేసి ఎక్కువ బిల్లులు చేసుకున్నారని ఆరోపించారు.అలాంటి కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు.

కార్లు తగలబెట్టింది ఎవరు?

ప్రజాశక్తి-కందుకూరు:పట్టణం తూర్పు శాలిపాలనలో గురువారం తెల్లవారుజాము తగులు పెట్టిన కార్ల విషయం ఇంకా తేలలేదు. గుర్తుతెలియని వ్యక్తులు రెండు కార్లు ఒక బంకును తగలబెట్టిన విషయం తెలిసిందే. ఈ విషయంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కారులను ఎవరు తగలబెట్టారు? ఎందుకు తగలబెట్టారు? అనే విషయం ఇంకా బయటకు రాలేదు. పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. పట్టణంలో కార్లు తగలబెట్టిన విషయం చర్చనీయాంశంగా మారింది. పోలీసులు ఈ కేసును ఎలా చేదిస్తారో వేచి చూడాలి.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

ప్రజాశక్తి - లింగసముద్రం:మండలంలోని లింగసముద్రం, పెద్దపవని గ్రామాలలోని ఎరువుల షాపులను అంతర్గత తనిఖీ విభాగం తనిఖీలు చేశారు. శుక్రవారం కావలి ఏడిఏ సిహెచ్ నాగరాజు తన బృందంతో కలిసి షాపులను తనిఖీ చేయడంతో పాటు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎరువుల నిల్వలను,అనుమతి పత్రాలను తనిఖీ చేశారు.సరైన పత్రాలను చూపని 9,50,000 విలువ కలిగిన ఎరువుల అమ్మకం నిలుపుదల చేశారు. సరైన పత్రాలు లేకపోయినా, అధికధరలకు ఎరువులను అమ్మిన కానీ షాప్ లైసెన్స్ లను రద్దుచేయబడునని హెచ్చరిక జారీచేశారు. కార్యక్రమంలో కందుకూరు వ్యవసాయ అధికారి షేక్ . అబ్దుల్ రహీం, మండల వ్యవసాయ అధికారి బి. రవికుమార్ పాల్గొన్నారు.

ఆలయ పాలక మండలి ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-వింజమూరు : వింజమూరు మండలం నల్లగొండ గ్రామంలో నీలగిరి పర్వతంపై వేంచేసియున్న శ్రీ భూదేవి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి, నూతన చైర్మన్, పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారం, ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా ఉదయగిరి ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్, సినిమా హీరో గుత్తికొండ కార్తికేయ హాజరయ్యారు. మాజీ చైర్మన్ లెక్కల చిన్న కొండారెడ్డి నివాసం వద్ద అతిథులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ గర్భగుడి వెలుపల ప్రాంగణంలో ఆలయ ఇఒ శంతయ్య ఆలయ చైర్మన్‌గా లెక్కల కాంతారెడ్డితో ప్రమాణ స్వీకారం చేయించారు. అలాగే పాలక మండలి సభ్యుల ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విశిష్ట అతిథులు ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి, లెక్కల చిన్న కొండారెడ్డి కుటుంబం శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమం లో మాజీ ఎంఎల్‌ఎ కంభం విజయ రామిరెడ్డి, పోలీస్ హౌసింగ్ మాజీ చైర్మన్ మెట్టుకూరు చిరంజీవి రెడ్డి, మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, ఉదయగిరి బిజెపి ఇన్‌ఛార్జ్ కదిరి రంగారావు, పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య, ఎంపిటిసి, స్కూల్ అన్నపురెడ్డి ప్రమీల, మాజీ చైర్మన్ బోగిరెడ్డి నాగిరెడ్డి, అన్నపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి, లెక్కల మాలకొండారెడ్డి, అన్నవ రెడ్డి మురళీధర్ రెడ్డి, అన్నపురెడ్డి మోహన్‌రెడ్డి, రూపునేని వెంకటేశ్వర్లు నాయుడు, లెక్కల చిన్న కొండారెడ్డి, లెక్కల రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరిని జిల్లాగా ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : జిల్లాల పునర్విభజనపై శనివారం మంత్రివర్గ ఉపసంఘం నెల్లూరు జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా ఉదయగిరి జిల్లా ఏర్పాటుపై స్పందించి ఉపసంఘం దృష్టికి తీసుకెళ్లాలని ఉదయగిరి జిల్లా సాధన కమిటీ శాసనసభ్యులు కాకర్ల సురేష్ దృష్టికి తెచ్చారు. శుక్రవారం వింజమూరు మండలం నల్లగొండ గ్రామంలో పర్యటన సందర్భంగా ఉద్యమ నాయకులు ఆయనను కలిసి మెమోరాండం అందజేశారు. ఉదయగిరి రెవెన్యూ డివిజన్‌పై సానుకూలంగా స్పందించిన కాకర్ల జిల్లా డిమాండుపై పట్టుబట్టాలని వారు కోరారు. ఉదయగిరి పరిసర 21 మెట్ట మండలాలను కలిపి జిల్లా చేయాలని ఉపసంఘానికి డిమాండ్ చేయాలని వారు కోరగా వెంటనే స్పందించిన శాసనసభ్యులు కాకర్ల సురేష్ మంత్రివర్గ ఉపసంఘం దృష్టికి తెస్తానని చెప్పడం శుభపరిణామన్నారు. కార్యక్రమంలో ఉదయగిరి జిల్లా సాధన కమిటీ నాయకులు ఎంఎల్ భాజా, శ్రీరామచంద్రమూర్తి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎల్ సి రమణారెడ్డి, బిజెపి జిల్లా నాయకులు ఎం.బాలకృష్ణ రెడ్డి, నారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎంపిడిఒ ఆధ్వర్యంలో శిక్షణ

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : స్థానిక మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఎంపిడిఒ పి. ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల స్థాయిలో సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్‌పై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఇద్దరు ఎంపిటిసిలు, ముగ్గురు సర్పంచులు, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు హాజరయ్యారు. వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా అతి తక్కువ సమయంలో ఈ శిక్షణ హాజరయ్యారు.

రూ.1.31లక్షలకు లడ్డు వేలం

ప్రజాశక్తి-ఆత్మకూర్ అర్బన్ : వినాయకచవితి పండుగ సందర్భంగా ఆత్మకూరు పట్టణంలోని నారాయణరావుపేట వినాయకుని లడ్డును రికార్డు ధరలో రూ.1.31 లక్షల వేలంపాటలో ఆత్మకూరుకు చెందిన బొబ్బల.విన్నయ్య, బొబ్బల ధనమ్మ, బొబ్బల.సుమన్, బొబ్బల.మానస దంపతులు పొందారు. ఆత్మకూరు పట్టణంలోని 14వ వార్డు నారాయణరావుపేటలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం వేలం రికార్డులను సృష్టిస్తూ ఉంది. ఈ వినాయకునికి ముస్లిం దంపతులు పూజ నిర్వహించడం ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించగా.. ఇప్పుడు మరో సంచలనం నమోదు కాబడింది. మూడు రోజులపాటు గణనాథుని చేతిలో ఉంచిన లడ్డును వేలంపాట నిర్వహించగా ఈ లడ్డు ప్రసాదాన్ని సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా ఉన్న ఈ ప్రాంత వాసి బొబ్బల విన్నయ్య, బొబ్బల ధనమ్మ కుమారుడు బొబ్బల సుమన్, బొబ్బల మానస దంపతులు, వీరి పిల్లలైన మనిత్ నంద, మోక్షిత గామినితో కలిసి రూ.1.31 లక్షలకు వేలంలో దక్కించుకొని లడ్డును పొందారు. వేలంపాట అనంతరం ఆ లడ్డు ప్రసాదాన్ని వీరు తలపై ధరించి మేళ తాళాలతో తమ ఇంటికి తీసుకువెళ్లారు.

తెలుగులోనే బోధించాలని వినతి

ప్రజాశక్తి-కావలి : గిడుగు రామమూర్తి జయంతి - తెలుగుభాషా దినోత్సవం " సందర్భంగా శుక్రవారం ప్రాథమిక స్థాయి విద్యాబోధన తెలుగు మాధ్యమంలో మాత్రమే ఉండేలా ప్రభుత్వం విద్యావిధానాన్ని రూపొందిస్తూ ఆదేశాలు ఇవ్వాలని, లౌకిక విజ్ఞానకేంద్రం ఆధ్వర్యంలో ఆర్‌డిఒ ఎం.వంశీకృష్ణకు వినతిపత్రం అందజేశారు. వారి ద్వారా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి విజ్ఞప్తి పత్రం అందించారు. వారిలో సి.శారద, చన్నా వెంకట్రామయ్య, జి.రాంప్రసాద్, ఎవి ప్రసాదరావు, కె.హరినారద రెడ్డి, ఫాతిమా, బుష్రా, రమేష్, కె.గోపీకృష్ణ, నక్కా.సాయిరాం ప్రసాద్, తదితర మిత్రబృందం పాల్గొన్నారు.

వరి రైతులకు అవగాహన

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని జి.కొండారెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం డిఆర్‌సి (జిల్లా వనరుల కేంద్రం), ఆత్మ ఆధ్వర్యంలో వరిపంట పండించే రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డిఆర్‌సి ఎడిఎ దేవసేన వరి పంటను పరిశీలించి ప్రధానంగా జింక్ లోపమును, గుర్తించారు. దాని నివారణ దుక్కిలో 20 కేజీ ల జింక్ ను వేసుకుంటే ఫలితం ఉంటుందని సాగులో ఉండే వరిపంటలో జింక్ లోపాన్ని తగ్గించడానికి చీలామిన్ జింక్ ను (స్ప్రే) చేసుకుంటే జింక్ లోపాన్ని తగ్గించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎన్.సునీల్, వివిఎ హరినాథ్, రైతులు పాల్గొన్నారు.

'గండికోట'కు పురస్కారం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ రామచంద్రాపురం ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు, సాహితీవేత్త గండికోట సుధీర్‌కుమార్ తెలుగు భాషా పురస్కారం అందుకున్నారు. తెలుగు సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ "సేవ" ఆధ్వర్యంలో నెల్లూరు పురమందిరంలో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గిడుగు వారసులు గిడుగు సరస్వతి, గిడుగు గణేష్ కార్తీక్ గండికోటకు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కంచర్ల సుబ్బానాయుడు మాట్లాడుతూ తెలుగు భాషలో కవితలు అనేక రచనలు చేసి పలు పురస్కారాలు అందుకున్నారని కొనియాడారు.

పాడి రైతులకు అవగాహన సదస్సు

ప్రజాశక్తి-దగదర్తి : హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ డైరీ వారు అనంతవరం గ్రామంలో హెరిటేజ్ పాలు పోసే రైతుల అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ రీజనల్ మేనేజర్ రైతులకు పాల సేకరణ, పాడి పశువుల పోషణలో విధానాలను గురించి కొన్ని అమూల్యమైన సలహాలు సూచనలను తెలియజేశారు. కార్యక్రమంలో మండలంలోని పెద్దపుత్తేడు గ్రామానికి చెందిన పాడి రైతు ఇటీవల దొడ్డి ప్రమాదంలో మరణించిన రైతు కుటుంబానికి రీజనల్ మేనేజర్ రూ.2లక్షల ప్రమాద బీమా చెక్కును ఆయన భార్యకు అందజేశారు. కార్యక్రమంలో కావలి ఏరియా ఫీల్డ్ మేనేజర్, పాల రైతులు పాల్గొన్నారు.

నిమజ్జనం ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని గత మూడు రోజులుగా వినాయక చవితి సందర్భంగా గణనాథుని ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామోత్సవాలు నిర్వహించి సాయంత్రం నిమజ్జనం చేసేందుకు భక్తులు ఆత్మకూరు చెరువు వద్దకు విగ్రహాలను తీసుకువెళ్లి మజ్జనం చేస్తారు. అందుకుగాను ముందస్తుగా ఆత్మకూరు ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఆత్మకూరు చెరువు వద్ద ప్రత్యేక ఏర్పాట్లను ఏర్పాట్లు చేశారు. ఆ ఏర్పాట్లను ఆత్మకూరు డిఎస్‌పి కె.వేణుగోపాల్, ఇన్‌ఛార్జ్ సిఐ వేమారెడ్డి అక్కడ ఏర్పాట్లను పరిశీలించారు.

మాజీ ఉపరాష్ట్రపతికి పుస్తకం అందజేత

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్ : మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడుకు తెలుగు భాష పుస్తకాన్ని, సామాజికవేత్త, న్యాయవాది ఇల్లా వెంకటరమణయ్య జ్ఞాపికగా అందజేసినట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు భాషా పితామహుడు గిడుగు రామమూర్తి జయంతి వేడుకను నిర్వాహకులు, స్థానిక టౌన్‌హాల్‌లో శుక్రవారం నిర్వహించారు. ఆ జయంతి వేడుకలో వెంకయ్య నాయుడుని, వెంకటరమణయ్య కలిసి పుస్తకం జ్ఞాపికను అందజేసినట్లు తెలిపారు.

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : బుచ్చిరెడ్డిపాలెం పట్టణం బలరాం నగర్ లోని వినాయకునికి చైర్ పర్సన్ మోర్ల సుప్రజ దంపతులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుచ్చిరెడ్డిపాలెం పట్టణ ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని మోర్ల సుప్రజ దంపతులు ఆ గణనాథునిని ప్రార్థించారు. పట్టణంలో పలుచోట్ల వినాయకునికి ఘనంగా పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలు చేశారు.

పాత పద్ధతిలోనే ఎఫ్‌సిలను కొనసాగించాలి

ప్రజాశక్తి-ముత్తుకూరు

సర్టిఫికెట్లు ఇచ్చే పద్ధతిని ఎటిఎస్ సెంటర్ల ద్వారా ప్రయివేట్ ఏజెన్సీలకు ఇచ్చే విధానాన్ని రద్దు చేయాలని పాత పద్ధతిలోనే ఎఫ్‌సిలను కొనసాగించాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ పేర్కొంది. ఈ మేరకు శుక్రవారం మండలంలోని కప్పలదొరువు ఎటిఎస్ సెంటర్ వద్దకు కప్పల దోరువు వెంకటేశ్వర స్వామి గుడి వద్ద నుండి ప్రణీత్ సెన్సార్ ప్రయివేట్ సెంటర్ వరకు రవాణారంగ కార్మికులు ర్యాలీగా బయలుదేరి ఆందోళన నిర్వహించారు. కార్యక్రమం లో సిఐటియు జిల్లా అధ్యక్షులు టివివి ప్రసాద్ మాట్లాడుతూ రవాణా రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి ప్రయివేట్ పెట్టుబడిదారీ ఏజెన్సీలకు అప్పగించేదాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. అదేవిధంగా వాహనం ఫిట్నెస్ సర్టిఫికెట్ కావాలంటే జిల్లాలోని వంద కిలోమీటర్ల పరిధిలో నుండి ప్రతి వాహనం ఇక్కడికి రావాల్సిందేనని ఈ క్రమంలో సెన్సార్ ద్వారా వాహనం ఎఫ్సి ఫెయిల్ అయితే మళ్లీ ఎఫ్సి బుక్ చేసుకుని మళ్లీ రావాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఇది వాహనదారులకు ఆర్థిక భారాన్ని అదేవిధంగా ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కె.సురేష్ మాట్లాడుతూ ఈ దేశంలో ఆర్థిక

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు ప్రసాద్

వ్యవస్థకు పట్టుకొమ్మలాంటి రవాణా రంగాన్ని నిర్వీర్యం చేసి పెద్దపెద్ద కార్పొరేట్ కంపెనీలకు అప్పగించే విధంగా మోటర్ వాహన చట్ట సవరణ బిల్లు సవరించి రవాణా రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసే పనిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయన్నారు. ఈ క్రమంలో ఆర్‌టిఎ కార్యాలయం ద్వారా అందించే అన్ని రకాల సేవలను ఆన్లైన్ చేసిందన్నారు. ఆర్‌టిఎ సేవల్లో ప్రధానమైన వాహనాలు ఫిట్నెస్ అట్లాగే లైసెన్స్ సంబంధించి సెన్సార్ ట్రాకింగ్‌లో తెచ్చి పూర్తిగా ఆర్‌టిఎ అధికారులు జోక్యం లేకుండా ఆర్‌టిఎ కార్యాలయాన్ని కూడా నిర్వీర్యం చేసే పనులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ట్రాన్స్పోర్ట్ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని వెంటనే రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆటో కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం వి రాజా మాట్లాడుతూ రవాణా రంగంలో కీలకంగా ఉండే ఆటో కార్మికులు ముందుగానే ఆర్థిక భారాలు తట్టుకోలేక ఫ్రీ బస్సు ప్రభావం వల్ల ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఇది చాలదన్నట్టు రాష్ట్ర ప్రభుత్వం ఎటిఎస్ సెంటర్లను ఏర్పాటు చేసి ఆటో కార్మికులపై మరింత ఆర్థిక భారం పెంచే పని చేసిందన్నారు. రాబోయే రోజుల్లో రవాణా రంగమే పూర్తిగా నిర్వీర్యమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని కాబట్టి వెంటనే ఎటిఎస్ సెంటర్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పాత పద్ధతుల్లోనే ఆర్‌టిఎ ప్రభుత్వ కార్యాలయల్లో ఫిట్‌నెస్ సర్టిఫికెట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు గడ్డం అంకయ్య, నక్క రాథయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి షేక్ మస్తాన్ షా, ఎపి జెన్కో నాయకులు నక్కా శ్యాంప్రసాద్, ఆటో కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎస్.బాబురావు, డి.లవన్ కుమార్, పెంచలయ్య రవీంద్ర, నున్నా, సురేష్, దయాసాగర్, టాక్సీ యూనియన్ నాయకులు మాల కొండయ్య, వెంకటేశ్వర్లు, ట్రక్ అండ్ గూడ్స్ యూనియన్ నాయకులు ఎస్‌కె గయాజ్, సుమారు 400మంది ఆటో ట్రాన్స్‌పోర్ట్ కార్మికులు పాల్గొన్నారు.



గిరిజనులను వేధిస్తున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-ఉలవపాడు

కరేడు భూ సేకరణ ఉద్యమ నాయకులు, బాధిత గిరిజన మహిళలు శుక్రవారం, హైదరాబాదులోని రాజ్ భవన్ పక్కన ఉన్న దిల్ కుషా గెస్ట్ హౌస్‌లో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్‌ను గిరిజన మహిళలు కలిసి వారి ఆవేదన వ్యక్తం పరిచారు. ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ చేపట్టారు. కరేడు భూ సేకరణ వ్యతిరేక ఉద్యమం ముమ్మరంగా జరుగుతున్న నేపథ్యంలో జులై 25న కరేడు రామకృష్ణాపురంలోని ముగ్గురు గిరిజన మహిళలను ఉలవపాడు మండల పోలీసులు అక్రమంగా, అర్ధరాత్రి అరెస్టు చేసి పోలీసు కస్టడీలో ఉంచిన విషయంపై నేషనల్ ఎస్టీ కమిషన్‌కు బాధిత గిరిజన మహిళలు ఫిర్యాదుపై విచారణ చేపట్టారు. ఈ విచారణలో బాధిత గిరిజన మహిళలు మానికల శిరీష, మానికల సుజాత, మల్లవరపు లలిత. ఆదివాసి అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ కార్యవర్గ సభ్యులు రమావత్ శ్రీరాం నాయక్, సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవీబీ కుమార్‌లు కరేడు రామకష్ణపురం గిరిజన మహిళలను తీసుకొని హాజరయ్యారు. ఈ విచారణలో పోలీసులు తరపున కందుకూరు డిఎస్పీ బాలసుబ్రమణ్యం హాజరయ్యారు. జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుల వద్ద గిరిజన మహిళలు తమ వాంగ్మూలాన్ని ఇచ్చారు. బాధిత గిరిజన మహిళలు గిరిజన సంఘం నాయకులు చెప్పినదంతా విన్న కమిషన్ సభ్యులు స్పందిస్తూ ఒక ప్రైవేటు సోలార్ కంపెనీకి ఎన్ని వేల ఎకరాల భూములు ఎందుకు అవసరమవుతాయి. అక్కడ మార్కెట్ రేటు అనుగుణంగా భూములకు నష్టపరిహారం చెల్లించడం, గిరిజన రైతుల అంగీకారం వంటి అంశాలకు క్లారిటీ చేయకుండా గిరిజనులపై పోలీసులు వేధింపులు ఎలా చేస్తారని హాజరైన డిఎస్‌పిని నిలదీశారు. ఈ విచారణకు జిల్లా ఎస్‌పిని రమ్మన్నాము ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ఇండోసోల్ కంపెనీకి చేస్తున్న భూసేకరణ, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, పోలీసుల వ్యవహరిస్తున్న తీరు మొత్తం అంశాలపై 15 రోజుల్లోపు సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అంతవరకు గిరిజనులపై పెట్టిన కేసులపై చర్యలు తీసుకోకూడదని పోలీసు అధికారులను హెచ్చరించారు. విచారణలో నెల్లూరు జిల్లా గిరిజన సంఘం నాయకులు చేవూరి రాంబాబు, రాచూరి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

పి4కు నేతాజీ కళాశాల సహకారం

ప్రజాశక్తి-సంగం

సిఎం చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చిన పి4 కార్యక్రమానికి సంగం నేతాజీ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు రెడ్డి ముందుకొచ్చారు. కళాశాలలో డిగ్రీ విద్యార్థినులకు తన సొంత ఖర్చులతో ఉచిత హాస్టల్ వసతి ఏర్పాటు ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విక్రమ సింహపురి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు పాల్గొని ఉచిత హాస్టల్ వసతి కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో సిఐ వేమారెడ్డి, ఎంపిడిఒ షాలెట్, ఎస్ఐ రాజేష్, టిడిపి మండల అధ్యక్షులు బాణా శ్రీనివాసులు రెడ్డి, సంగం సొసైటీ అధ్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాసులు యాదవ్, టిడిపి నాయకులు కాకు మధుసూదన్ రావు, పిట్టు పట్టాభిరామిరెడ్డి పాల్గొన్నారు.

ప్లాట్లను క్రమబద్ధీకరించుకోండి..

ప్రజాశక్తి-కావలి

అనధికార లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి ప్రభుత్వం గొప్ప అవకాశం కల్పించిందని కావలి ఎంఎల్‌ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. నెల్లూరులోని నగరపాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం మంత్రి పొంగూరు నారాయణ, పలువురు ఎంఎల్‌ఎల సమక్షంలో విలేకరులతో ఎంఎల్‌ఎ మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం (ఎల్ఆర్ఎస్) అమల్లోకి వచ్చిందని, అనధికార లేఅవుట్లలో ప్లాట్లు కలిగిన వారు మార్కెట్ విలువలో 7శాతం చెల్లించి, వాటిని క్రమబద్ధీకరించుకోవాలన్నారు. ఇలాచేస్తే భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు లేకుండా బ్యాంకు రుణాలు పొందే వీలుంటుందని, భవన అనుమతులు కూడా సులభంగా లభిస్తాయని తెలిపారు. తెలిసి, తెలియక అనధికార ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి ఈ పథకం ఎంతో మేలు చేస్తుందని తెలిపారు.

మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ కావ్య క్రిష్ణారెడ్డి

నెల్లూరు జిల్లాలో వివిధ మండలాల్లో పెద్ద ఎత్తున లేఅవుట్లు ఏర్పడ్డాయని, వీటిని రెగ్యులర్ చేసుకుంటే ప్లాట్ యజమానులు న్యాయబద్ధంగా లాభాలు పొందగలరని తెలిపారు. ప్రస్తుతం కావలి నియోజకవర్గంలోనే దాదాపు 825 ఎకరాల వరకు అనధికార లేఅవుట్లున్నా యని, వీటిని క్రమబద్ధీకరిస్తే ప్రతి పేదవాడికి ధైర్యం కలుగుతుందని, అవసరమైతే ఆస్తిని అమ్ముకునే అవకాశం కూడా ఉంటుందని ఎంఎల్‌ఎ తెలిపారు. మంత్రి నారాయణ నాయకత్వంలో జిల్లాలో లేఅవుట్లన్నీ రెగ్యులర్ అయ్యేలా చర్యలు జరుగుతున్నాయన్నారు.

రెండోరోజూ నిడిగుంట అరుణ విచారణ

ప్రజాశక్తి-కోవూరు : నిడిగుంట అరుణపై జరుగుతున్న పోలీసు విచారణ రెండవ రోజు మరింత ఉత్కంఠ రేపింది. అరుణపై పలు కేసులు నమోదవడంతో కోర్టు ఆదేశాల మేరకు రెండు రోజుల పోలీస్ కస్టడీకి అప్పగించిన విషయం తెలిసిందే. శుక్రవారం రెండవ రోజు విచారణలో పోలీసులు ఆమెను గట్టిగా ప్రశ్నించగా, పలువురు సహచరుల పేర్లు బయటకు వచ్చినట్లు సమాచారం. అరుణను విచారించేందుకు శుక్రవారం అడిషనల్ ఎస్పి సౌజన్య, రూరల్ డిఎస్పి గట్టమనేని శ్రీనివాసరావు, సిఐలు సుధాకర్ రెడ్డి, నాగేశ్వరమ్మ ఉన్నారు. అరుణ సమాధానాల్లో అనేక విరుద్ధతలు ఉన్నాయని పోలీసులు గుర్తించినట్లు తెలుస్తోంది. శనివారమూ విచారించనున్నారు.

తొలగించిన పింఛన్లను కొనసాగించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలో వివిధ కారణాలతో తొలగించిన పింఛన్లను యథావిధిగా కొనసాగించాలని ఆత్మకూరు ఆర్‌డిఒ ఆఫీస్‌లో ఎఒకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యామాల మధు మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ కారణాలతో పింఛన్లు తొలగించారని తెలిపారు. వికలాంగుల పింఛన్లకు సంబంధించి పాక్షికంగా వికలాంగులు ఉన్నారనే సాకు చూపుతూ వారికి అర్హత లేదని చెప్పి పింఛను తొలగించడం జరిగిందన్నారు. ఇది చాలా దారుణమైన చర్య పింఛన్ల పైనే ఆధారపడి జీవిస్తున్న వికలాంగులు ఇతరులు పింఛన్ ఆగిపోవడంతో వారిని పట్టించుకునే వారు లేక దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత అధికారులు స్పందించి తొలగించిన పింఛన్లను మరోసారి విచారణ జరిపి నిజమైన అర్హులకు పింఛన్లు అందజేయాలని, లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో మరో ఉద్యమానికి పిలుపునిస్తుదన్నారు. కార్యక్రమంలో సిపిఐ టౌన్ కార్యదర్శి జంగం నాగరాజు, జిల్లా సమితి సభ్యులు ఇండ్ల అంకమ్మ, మున్సిపల్ నాయకులు బి.హజరత్, ఎం.కొండయ్య, రమణయ్య, మాలకొండయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



రైతుసంఘం నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - ఉదయగిరి

దత్తులూరు మండల రైతుసంఘం నూతనంగా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకైంది. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం కార్యదర్శి మూలి వెంగయ్య అధ్యక్షతన ప్రారంభమైన మూడో మహాసభలో 13మంది కమిటీ సభ్యులతో నూతనంగా దత్తులూరు మండల రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా దాసరి ఓబుల్ రెడ్డి, కార్యదర్శిగా రెండవసారి పచ్చవ వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులుగా కె.లక్ష్మీ రెడ్డి సహాయ కార్యదర్శిగా బి.బాలయ్య ట్రెజరీగా డి.గంగయ్యను ఎనిమిది మంది కమిటీ సభ్యులతో నూతన కమిటీని ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో ఏరియా కమిటీ సభ్యులు మల్లికార్జున్, సింహాద్రి బయన్న, తదితరులు పాల్గొన్నారు.

పొలం ఆక్రమణపై ఫిర్యాదు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలం చిరమణ గ్రామ పంచాయతీ మదారాబాద్ గ్రామానికి చెందిన చీమల మాల కొండయ్య అనే వృద్ధుడు 40యేళ్లుగా అనుభవిస్తున్న తన సొంత పొలాన్ని ఇతరులు ఆక్రమించేందుకు దౌర్జన్యం చేస్తున్నారని, ఆత్మకూరు ఆర్‌డిను కలిసి తనకు న్యాయం చేయాలని వినతి పత్రం అందించారు. అనంతరం ఆత్మకూరులో విలేకరులతో మాట్లాడుతూ తమ గ్రామానికి చెందిన జడ.అయ్యన్న అనే వ్యక్తి నుండి 40యేళ్ల క్రితం గ్రామంలో సాగులో ఉన్న ఐదు ఎకరాల 60 సెంట్లు పొలాన్ని కొనుగోలు చేసి అప్పటి నుండి పలు రకాల పంటలను వేసుకొని పంటలు సాగు చేసుకుంటూ తమ కుటుంబ పోషణ చేసుకుంటూ జీవిస్తున్నామని కానీ ఇటీవల కొందరు తమ గ్రామానికి సంబంధం లేని వ్యక్తులు తమ పొలాన్ని వారి పేరిట నమోదు చేసుకొని ఇది తమ పొలం అని తమను పొలం నుండి వెళ్లిపొమ్మంటూ తనపై దౌర్జన్యం చేస్తున్నారని వాపోయారు. 40యేళ్లుగా సాగు చేసుకుంటూ దానిపై ఆధారపడి జీవిస్తున్న తమ వృద్ధ దంపతులకు, ఈ పొలం జీవనాధారంగా ఉందని ఈ పొలం విషయంలో తమ గ్రామంలో విచారించి పొలం ఎవరి అనుభవంలో ఉందో పొలం ఎవరిదో కనుక్కొని తనకు తగు న్యాయం చేయాలని చినమాలకొండయ్య ఆవేదన వెళ్లబుచ్చాడు.

దాడి కేసులో న్యాయం చేయండి..
-ఐఎఫ్ఎస్ అధికారి శ్రీనివాసులు రెడ్డి

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

తమ కుటుంబ సభ్యులపై దాడి చేసిన మహిళపై, పోలీసులు తగు చర్యలు తీసుకొని, న్యాయం చేయాలని, ఇండియన్ ఫారెన్ సర్వీస్ అధికారి శ్రీనివాసులు రెడ్డి కోరారు. స్థానిక జర్నలిస్ట్ భవన్ ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం ఆయన మాట్లాడారు. దాడి సంఘటనపై తాను వేదయపాలెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశానని తెలిపారు. ఫిర్యాదును విత్‌డ్రా చేసుకోవాలని తనకు బెదిరింపు ఫోన్ కాల్స్ వస్తున్నాయని తెలిపారు. అని పోలీసులు దాడి సంఘటనపై, తక్కువ సెక్షన్లు పెట్టి కేసును దారి మళ్లిస్తారేమోనని సందేహం వేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు.

వైసిపి నేతల హౌస్‌అరెస్ట్ దుర్మార్గం

ప్రజాశక్తి-కావలి

మాజీ ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఇంటికి పరామర్శకు వస్తున్న కాకాణి గోవర్ధనరెడ్డి, ఎం.ఎల్.సి. పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా బాధ్యులు కానూరు శ్రీనివాసరావులను అరెస్ట్ చేసి, వైసిపి నాయకులను రామిరెడ్డి ఇంటి వద్దకు రానివ్వకుండా అడ్డుకోవడం పిరికి పందచర్యగా వైసిపి నాయకులు ఏద్దేవా చేశారు. శుక్రవారం స్థానిక ఆర్.ఎస్.ఆర్. కళ్యాణ మండపంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు గంధం ప్రసన్నాంజనేయులు, కనుమర్లపూడి వెంకట నారాయణ, పత్రి మహేశ్వరి, పరుసు మాల్యాద్రి, వెంగాళశెట్టి కళ్యాణి, నాగేశ్వరమ్మ, బీద రమేష్, కనుపర్తి రాజశేఖర్ మాట్లాడారు. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని జైల్లో 86 రోజులు ఉన్నాడంటున్నారు.. మరి మీనాయకుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు కూడా జైల్లో 53 రోజులున్నాడు గదా.. అయినా చంద్రబాబు లాగా తనకు ఆరోగ్యం బాగాలేదు.. వయసు సహకరించలేదనే కుంటిసాకులు కాకాణి చెప్పలేదన్నారు. తనను అన్యాయంగా అరెస్ట్ చేశారని, తనను విడుదల చెయ్యాలని పోరాడారన్నారు. అదేవిధంగా తమ ఎం.ఎల్.సి. పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని వ్యక్తిత్వ హననం చెయ్యడం ఎం.ఎల్.ఎ. కావ్యకు సరికాదన్నారు. కరోనా కష్ట సమయంలో చంద్రశేఖర్ రెడ్డి చేసిన సేవలు మరువరానివని, అలాంటి వ్యక్తిని వ్యక్తిగతంగా విమర్శించడం, లెక్చరర్‌గా పనిచేసిన ఎం.ఎల్.ఎ. దగుమాటి వెంకట కృష్ణారెడ్డికి తగదన్నారు. అన్నవరం క్వారీలో అక్రమ మైనింగ్ జరుగుతుంటే ఫొటోలు తీసేందుకు వెళ్లిన ఇద్దరు యువకులపై రౌడీషీట్లు పెట్టారని, అసలు ఊర్లో లేని ఎం.ఎల్.ఎ. కావ్యపై, బెంగుళూరులో ఉన్న రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి హత్యా ప్రయత్నం చేశాడని హైడ్రామాతో అక్రమంగా హత్యా యత్నం కేసుపెట్టారని విమర్శించారు. ఇకనైనా ఈ పిరికిపందచర్యల్ని కట్టి పెట్టాలని, ఎలా పడితే ఆలా విమర్శించేటప్పుడు ఒళ్ళు దగ్గర పెట్టుకోవాలని హెచ్చరించారు.

మాట్లాడుతున్న వైసిపి నాయకులు

పలుచోట్ల జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

విద్యార్థులకు జాతీయ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ ఒక రోల్‌మోడల్ అని నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మండలంలోని నరసాపురంలోనీ ఎం.వి.ఆర్.ఆర్. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాష దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మైపాడు స్టేట్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసులు రెడ్డి విచ్చేశారు. అనంతరం విద్యార్థులు అట్టహాసంగా స్పోర్ట్స్ డ్రిల్లును నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు వ్యాయామ ఉపాధ్యాయుడు ముజీర్ విద్యార్థులకు ఆటలు పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో గంగపట్నం పాఠశాల ప్రధానోపాధ్యాయులు చలపతి, వ్యాయామ ఉపాధ్యాయుడు ముజీర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కావలిలో..

ప్రజాశక్తి - ఉదయగిరి : జాతీయ క్రీడా దినోత్సవాన్ని సందర్భంగా క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ 120వ జయంతిని మేకపాటి గౌతంరెడ్డి వ్యవసాయ కళాశాలలో శుక్రవారం ఘనంగా జాతీయ సేవా పథకం, ఫిజికల్ డైరెక్టర్ నిర్వహించారు. అందులో భాగంగా ఇన్‌ఛార్జి అసోసియేట్ డీన్ డాక్టర్ టి.గోపికృష్ణ మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం ఆయన విద్యార్థిని విద్యార్థులతో గత నాలుగు రోజులుగా పలు క్రీడలు 50 మీటర్స్ రన్, వాలీబాల్, థగ్ ఆఫ్ వార్ నిర్వహించి గెలుపొందిన వారికి సర్టిఫికెట్స్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ రమణ, బోధన సిబ్బంది డాక్టర్ రఘునాథ రెడ్డి, డాక్టర్ సునీత, డాక్టర్ అశోక్ డాక్టర్ మాధవి, డాక్టర్ శోభ, డాక్టర్ రాజేశ్వరి, డాక్టర్ శ్రీకాంత్, లహరి విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బిట్రగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మేర యువ భారత్ నెల్లూరు, అక్షయ ఉమెన్ అసోసిషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. క్రీడా దినోత్సవంలో భాగంగా కళాశాల విద్యార్థులకు వివిధ ఆటలు పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేరా యువ భారత్ నెల్లూరు జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి, సెట్నేల్ మేనేజర్ శ్రీనివాసులు కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు పాల్గొన్నారు. అనంతరం మేజర్ ధ్యాన్‌చంద్ పటానికి పూలమాలలు వేసి నివాళాలు అర్పించారు. కార్యక్రమంలో స్థానిక యువత కళాశాల సిబ్బంది, ఎన్‌జిఒ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : నాటి మేటి హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ జన్మదినాన్ని స్మరించుకునేందుకు నిర్వహించే జాతీయ క్రీడా దినోత్సవాన్ని విట్స్ కళాశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఫిజికల్ డైరెక్టర్ల శిక్షణలో సాధించిన అవార్డులను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. కార్యక్రమంలో పి.డి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : జవహర్ భారతీయ కళాశాలలో జాతీయ క్రీడా దినాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి సుబ్రహ్మణ్యం నాయుడు మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలను సమర్పించి నివాళులర్పించారు. కార్యక్రమంలో పలువురు కళాశాల క్రీడాకారులు,వాకర్స్ పాల్గొని నివాళులర్పించారు.

31న లౌకిక ప్రజాతంత్ర వేదిక సభ

ప్రజావక్తి-వింజమూరు : లౌకిక ప్రజాతంత్ర వేదిక సభ కార్యక్రమం 31వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో జరుగుతుందని జిల్లా సన్నాహక కమిటీ అధ్యక్ష ఉపాధ్యక్షులు అంకయ్య పరంధామయ్య తెలిపారు. దేశంలోని ప్రజాస్వామిక హక్కులు లౌకిక విలువలు పైన తీవ్రమైన దాడి జరుగుతుందని ఈ నేపథ్యంలో లౌకిక ప్రజాతంత్ర వేదిక సభా కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కావున పైకార్యక్రమంలో ఉపాధ్యాయులు మేధావులు ప్రజాస్వామ్య వాదులు తదితరులు పాల్గొని ఈ సభను జయప్రదం చేయాలని సన్నాహక కమిటీ కోరింది. కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి వి.బాలసుబ్రమణ్యం, చొప్ప రవీంద్ర, మాజీ తహశీల్దార్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ అంకయ్య, ఉపాధ్యక్షులు మామయ్య, చింతల జాషువా, ఎం కృష్ణారావు, కే రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

In the Court of the Principal Junior Civil Judge : Nellore

O.S.No. 427 / 2024

Canara Bank,
Jonnalagaddavari Street Branch,
Nellore, Represented by its
Branch Manager - Plaintiff

Vs

M/s. Sabitha Parking Tiles Industries,
Rep. by its Prop. **Medara Sabitha** - Defendant

Notice

To,
M/s. Sabitha Parking Tiles Industries,
Rep. by its Prop. **Medara Sabitha,** W/o **Pavan Kumar,** Office at : D.No. 2-180, Lakshminarayanapuram, Opposite N.T.S, Padugupadu Village, R/o Bandarumanyam, Chinnapadugupadu, Kovur Mandal, SPSR Nellore District-524137.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే30-10-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Sk. Yasdani, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **94403 90245**

IN THE COURT OF THE HONOURABLE PRINCIPAL DISTRICT JUDGE, NELLORE

A.S.No. 185 / 2018

Lingaladinne Venkata Rami Reddy - Appellant

Vs.

1.Borreddy Hazarathamma
and 4 others - Respondents

Notice

To,
R2. **Lingaladinnea Rami Reddy,** S/o. **Subba Reddy,** Residing at Kondalarayudu Kandriga Centre, Pathapadu Post, Chejerla Mandal, SPSR.Nellore District
R3. **Lekkala Penchalamma,** W/o. **Ramana Reddy,** Residing at Pamchedu Village and Post, Buchireddypalem Mandal, SPSR.Nellore District
R4. **Pollu Vijaya Bhaskar Reddy,** S/o. **Lakshmi Reddy,** Residing at Gangireddypalli Village, Bramhamgari Matam Mandal, YSR.Kadapa District.
R5. **Maddireddy Sivakesava Reddy,** S/o.**Venkata Reddy,** Residing at Nellore Hospital, near Red Cross, Madras Bus stand, Nellore-524003.

పై నెంబరున అప్పిలెంట్ కోవూరు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారు ఒ.ఎస్.నెం. 176/2011 అను దావాలో తే31-01-2018దిన ఇచ్చిన తీర్పుమీద పై తెలిపిన కోర్టులో అప్పీలు దాఖలు చేసియున్నారు. సదరు అప్పీలు లో మీకు నోటీసు నిమిత్తం **తే03-09-2025ది**కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

వై.వెంకట సురేష్, B.Sc., L.L.B,
అప్పిలెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the III Addl. Junior Civil Judge : Nellore.

O.S.No. 887 / 2019

State Bank of India,
RASMEC, Vedayapalem, Nellore.
Rep. by its **Chief Manager** - Plaintiff

Vs

Pakapati Surendra Reddy - Defendant

Notice

To,
Pakapati Surendra Reddy,
S/o **Ramanaiah,** residing at 15-462,
Azad Street, Kanakamahal Centre, Nellore,
SPSR Nellore District.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే25-09-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

జి.వి.ఎల్. నాగమణి, బి.ఎ., బి.ఎల్.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE : NELLORE

I.P.NO. 55 / 2025

Nara Sumanth Kumar - Petitioner

Versus

1. **Raja Masthanaiah**
2. **Raja Manish**
3. **Raja Balu**
4. **Raja Hazarathaiah**
5. **Yogi Ramulu**
6. **Konathalapalli Narasimhulu**
7. **Potti Balaji**
8. **K.V. Subba Rao**
9. **Nerella Venkata Satyanarayana**
10. **Bommu Srinivasulu Reddy**
11. **Koppa Venkateswarlu**
12. **Anumalasetty Hazarathaiah**
13. **Narahari Kishore**
14. **Raja Sudhakar**
15. **Satyanarayana Guptha**
16. **Chundaru Aravind**
17. **Nimmala Sai Jaya Lakshmi**
18. **Ralla Gajendra Babu**
19. **Kumar Reddy**
20. **Nunna Ramanaiah**
21. **K.L.Narayana**
22. **Murari Setty Tirupathi Swami**
23. **Polavarapu Sreenivasulu Reddy**
24. **Bammina Masthanaiah** - Respondents

జనరల్ నోటీసు

పై నెంబరున పిటిషనరు తనని ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుతూ పై తెలిపిన కోర్టులో **ఐ.పి.నెం.55/2025** ను దాఖలు చేసియున్నందున, సదరు పిటిషన్‌పై ఎవ్వరికైనను ఆక్షేపణలు ఉన్నయెడల **తే28-10-2025ది** న **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినదిగా ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

Shaik Masthan Valli, B.Com., L.L.B.,
K. Avinash, M.C.A., L.L.B.,
పిటిషనరు తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

ప్రజాశక్తి
45వ వార్షికోత్సవ
ఆత్మకూరు నియోజకవర్గ ప్రత్యేక అనుబంధం - VIII పేజీలు
Advt Feature



శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శనివారం 30 ఆగస్టు 2025

45 ఏళ్ల ప్రజాశక్తి ప్రస్థానం

ప్రజాశక్తి ప్రతినిధి -నెల్లూరు

దోపిడి రహిత సమాజ నిర్మాణానికి ప్రతి అక్షరం ప్రజల పక్షం అన్న నినాదంతో నడుస్తున్న ప్రజాశక్తి దినపత్రికలోని ప్రతి అక్షరం ప్రజల పక్షంగానే ఉంటుంది. ప్రస్తుతం మన చేతుల్లో ఉన్న ప్రజాశక్తి దినపత్రిక 45 ఏళ్ల కిందట పురుడు పోసుకుంది. ప్రజాశక్తి పత్రిక జాతీయోద్యమం కాలం నుంచే వెలువడుతోంది. జాతీయ ఉద్యమ కాలంలోనే 1942లో కమ్యూనిస్టు పార్టీ అధికార పత్రికగా మద్రాసులో మొదటిసారి ఆవిర్భవించింది. 1945 నుంచి విజయవాడ కేంద్రంగా ప్రజాశక్తి మొదలయింది. జాతీయ ఉద్యమ నాయకులకు ప్రజాశక్తి పత్రిక కరదీపికగా మారడంతో బ్రిటిష్ హయాంలో నిషేధానికి గురైంది. ఈ పత్రిక స్వాతంత్రం వచ్చాక 1948 లోను నిషేధానికి గురైంది. తెలంగాణ విముక్తి కోసం ప్రజాశక్తి నిర్వహించిన పాత్ర పై అప్పటి పాలకులు తట్టుకోలేక నిషేధానికి గురి చేశారు .1969లో వారపత్రికగా తిరిగి ప్రజాశక్తి పునః ప్రారంభమైంది. ఆ తరువాత 1981ఆగస్టు 1 నుంచి దినపత్రికగా రూపుదిద్దుకొని దాదాపు నాలుగు దశాబ్దాలకు పైగా శ్రామిక వర్గానికి పీడిత తాడితులకు అభివద్ధి కాముకులకు అభ్యుదయ వాదులకు కరదీపికగా ప్రజాశక్తి కొనసాగుతోంది. భూ పోరాటమైన వ్యవసాయ కార్మికుల కూలీ పోరాటాలైన అన్నదాతల ఆకలి పోరాటాల కైనా ఉద్యోగ ఉపాధ్యాయులు హక్కుల కోసమైనా ప్రజాశక్తి నేనున్నా నంటూ వారికి అండగా నిలుస్తోంది. ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రజలు కష్టజీవులు పడే ఇబ్బందులను ఇతర పత్రికలు పక్కదోవ పట్టించే ప్రయత్నం చేసిన వాస్తవాలను ప్రతిబింబించేలా ప్రజాశక్తి ముందు వరసలో నిలుస్తోంది. ఆయా వర్గాల ప్రజల మన్ననలతో ప్రజాశక్తి దీనితనాభివద్ధి చెందుతుంది. 1981లో మొదలైన ఈ పత్రిక రాష్ట్రవ్యాప్తంగా 10 ఎడిషన్ లతో మిగతా పత్రికలకు దీటుగా పోటీలో నిలబడింది. నెల్లూరు జిల్లాలో సమస్యలు ప్రజా సమస్యలు వెలుగు తీయడం ప్రజా పోరాటాలను రూపొందించడంలో ప్రజాశక్తి తనదైన పాత్ర పోషించింది . భూమికోసం భుక్తి కోసం అభ్యున్నతి కోసం తెలుగు ప్రజలు కదలిన ప్రతిసారి ప్రజాశక్తి వారి గలమైంది పోరాట పతాక అయింది. వారికి కష్టమొస్తే అండగా నిలిచింది వారిని కదిలించింది పాలకుల వికత పోకడలో పోతే నిలువెత్తు ప్రశ్నా అయింది. కుల వివక్షతను నిలదీసింది. మహిళల హక్కుల కోసం నినదించింది. కార్పొరేట్ల ఖజానాల్లో నింపడమే లక్ష్యంగా అమలవుతున్న నయా ఉదారవాదా ఆర్థిక విధానాల గుట్టు విప్పుతూ మతోన్మాదుల, కార్పొరేట్, మధ్య నేలకొన్న రహస్య బంధాన్ని బట్టబయలు చేయడంలో ప్రజాశక్తి ఎప్పుడు ముందుంది. మతోన్మాదంపై రాజీలేని పోరాటం ప్రజాశక్తిది. విశాఖ ఉక్కు కోసం, విభజన హామీల కోసం, ప్రత్యేక హెూదా సాధన కోసం, వెనుకబడిన ప్రాంతాల అభివద్ధి కోసం, నిర్వహించేది నిలదీసేది అక్షర బాణాలు సంధించేది ప్రజాశక్తి మాత్రమే.

కరేడు నుండి శ్రీకాకుళం రాయలసీమ వరకు వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రజల ఏకైక గళం ప్రజాశక్తి. అందుకే ప్రతి అక్షరం ప్రజల పక్షం అన్న నినాదం తో ముందుకు సాగుతుంది. తెలుగు దినపత్రికల్లో ప్రజాశక్తిది విశిష్ట స్థానం . ప్రత్యామ్నాయ ప్రజా జర్నలిజానికి ప్రతీక గా ఈ పత్రిక నిలిచింది. నిరంతరం అక్షర తూటాలతో అవినీతి అక్రమాలను ప్రజాశక్తి చీల్చి చెండాడు తుంది. ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొడుతుంది. ధనస్వామ్యంపై ధ్వజమైత్తుతుంది నిస్సహాయుల తరఫున నికరంగా నిలబడుతుంది. సమాజ మార్పునకు విశేష కషి చేస్తుంది. అందుకే అది ప్రజల పత్రిక గాను కార్మిక, కష్టజీవుల పత్రిక గాను గుర్తింపు పొందింది. ఈ పత్రికకు అడుగడుగున జన సహాయం అందుతూనే ఉంది. ప్రజలే దీనికి అండ దండ . అన్ని రంగాలకు చెందిన వార్తలు ప్రచురిస్తూ ప్రజాశక్తి ప్రజల ఆదరణ పొందుతుంది. ప్రత్యేక అంశాలతో ప్రజలను ఆకట్టుకుంటూ దినదినాభివద్ధి చెందుతుంది. దీనిలో భాగంగానే పత్రిక అంచెలంచెలుగా ఎదుగుతూ నేడు 45 వార్షికోత్సవం నిర్వహించుకుంటుంది.

నిఘా నేత్రాలతో నేరాలు నియంత్రణ

ఆత్మకూరు సిఐ గంగాధర్

సిఐ గంగాధర్ వెల్లడి

ప్రజాశక్తి - ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు సర్కిల్ పరిధిలో పోలీసులు సిసి కెమెరాల ద్వారా నేరాలు , అసాంఘిక కార్యక్రమాలకు చెక్‌పెట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు సిఐ గంగాధర్ తెలిపారు. ప్రజాశక్తి వార్షికోత్సవాన్ని ఆయనను పలకరించగా ఆయన నేరాల నియంత్రణకు తీసుకుంటున్నట్లు చర్యలను వివరించారు. పెరుగుతున్న అనేక రకాల మోసాలు, నేరాలను ఆదునిక సాంకేతికత పరిజ్ఞానంతో అరికట్టేందుకు చర్యలు తీసుకుం టున్నామన్నారు. సర్కిల్ పరిధిలోని 4 పోలీస్ స్టేషన్ పరిధిలో నిత్యం నిఘా నేత్రాలతో పర్యవేక్షిస్తున్నామన్నారు. సర్కిల్ పరిధిలో ఆత్మకూరు, అనంతసాగరం, మర్రిపాడు, సోమశిల పరిధిలోని పోలీస్ స్టేషన్లలో సిసి కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. వీటి ద్వారా నేరాలు నియంత్రణకు చెక్ పెట్టడంతో పాటు పలు కేసులను ఛేదించినట్లు తెలిపారు. ఆత్మకూరు పట్టణంలో ప్రధాన కూడళ్లలో దాదాపు 50 వరకు సిసి కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నెల్లూరు పాలెం సెంటర్, అభిరామ్ హాస్పిటల్ కూడలి, సోమశిల సెంటర్ కూడలి, . బి ఎస్ ఆర్ సెంటర్ , మహాలక్ష్మి సెంటర్, సత్రం సెంటర్, నాగేంద్రపురం సెంటర్ , ఇలా ఎంట్రీ నుండి ఎగ్జిట్ వరకు ఉన్న ప్రధాన సెంటర్లలో సిసి కెమెరాలు ఏర్పాటుచేసి పోలీసులు నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా ఎక్కడైనా అనుమానంగా సంచరిస్తే సిసి కెమెరాలు ద్వారా కనిపెట్టి నిందితులను అదుపులోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని శివారు నిర్మాణుష్యమైన ప్రాంతాలు దేవాలయాల వద్ద సిసి కెమెరాలు , డ్రోన్ల ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. దీంతో నేరాల నియంత్రణలతో సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాలు ఎంతో కీలకంగా మారాయని తెలిపారు. సిసి కెమెరాలు పై వ్యాపారస్తులకు ప్రజలకు ఆత్మకూరు డిఎస్‌పి కెవేణుగోపాల్ , సిఐ గంగాధర్ ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణ ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చారు. స్వచ్ఛందంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని వ్యాపారులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.ఆత్మకూరు పట్టణంలో దాదాపు 50 సీసీ కెమెరాలు బిగించినట్లు సిఐ తెలిపారు. నెల్లూరు పాలెం సెంటర్ , అభిరాం హాస్పిటల్ సెయింట్ మేరీ స్కూల్ , సోమశిల సెంటర్, బిఎస్సార్ సెంటర్, మహాలక్ష్మి సెంటర్, బైపాస్ సెంటర్ , సత్రం సెంటర్ , నాగేంద్రపురం , టౌన్ మొత్తం పెట్టి ఇవి అన్ని పెట్టడం కాకుండానే అభయాంజనేయ స్వామి టెంపుల్ వద్ద అప్పారావు పాలెం వెళ్లే జంక్షన్లోనూ , దేపూరు జంక్షన్ లోని ఇలా అన్నిచోట్ల పెట్టి కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు సిసి కెమెరాల ద్వారా కేసులను ఎలా ఛేదించారో వివరించారు. తెలిపారు.

'పది'లో పేద విద్యార్థిని ప్రతిభ

కష్టాలను అధిగ మించి అత్యుత్తతమ మార్కులు సాధన - దాతలకు కృతజ్ఞతలు

ప్రతిభ కనబరిచిన విద్యార్థి శృతి

ప్రజాశక్తి మర్రిపాడు

పేదరికం ప్రతిభకు అడ్డు కాదని, విద్యలో కుటుంబానికే కాక సమాజానికి స్ఫూర్తిగా నిలిచింది విద్యార్థి. మండలంలోని అనం తపురం గ్రామానికి చెందినపాగల పది ఫలితాల్లో శతి మంచి ప్రతిభ కనబరిచింది. పాగల రామయ్య, మస్తానమ్మ దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఒకకుమారుడు. తండ్రి మరణించడంతో తల్లి కూలి పనులు చేసుకుంటూ పిల్లలను ప్రభుత్వ బడుల్లోచేర్పించింది. 2025 సంవత్సరంలోజరిగిన పదవ తరగతిపరీక్షల్లోశతి 571 మార్కులు సాధించి ఒంగోలు ట్రిబుల్ ఐటీ క్యాంపస్ లో ప్రవేశం పొం దింది. దీంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ బడిలో చదివినా కార్పొరేట్ స్కూల్ విద్యా ర్థులతో పోటీ పడి విజేతగా నిలిచి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచింది.ట్రిబుల్ ఐటీలో సీటు సాధించిన ఆర్థిక భారాలు వెంటాడుతున్నాయి. ఒంగోలు క్యాంపస్ కు వెళ్లేందుకు ప్రయాణం ఖర్చులు, ఫీజులు, కుటుంబానికి భారం అయ్యాయి. శతి సోదరుడు పదో తరగతిలో 550మార్కులు సాధించి ట్రిబుల్ ఐటి సీటు కోసం ప్రయత్నించి నిరాశతో జూనియర్ కాలేజీలో విద్యను కొనసాగిస్తున్నాడు. చెల్లెలు 8వ తరగతి చదువుతుంది. దాతల సాయం కోసం ఎదురు చూస్తున్న విద్యార్థినిశీర్షిక వాట్సాప్ గ్రూపుల్లో రాగా చూసిన ఆత్మకూరు ఆర్డీఓ పావని వెంటనే స్పందించి దాతల ఆచూకీ కోసం గాలించగా అదే గ్రామానికి చెందిన మండల మాజీ ఎంపీపీ కటారు రమణయ్య యాదవ్ ను ఫోన్ ద్వారా సంప్రదించగా విద్యార్థినికి, ఆమె కుటుంబాన్ని దత్తత తీసుకొని ఆర్థిక సహాయం అందించారు.ప్రతిభా వంతులకు ఎల్లవేళలా సహకారం ఉంటుందని గ్రామస్థులు ఆనందం వెలుబుచ్చారు.

శృతికి ఆర్థిక సాయం అందజేస్తున్న దాత

నిరుపయోగంగా ఉన్న నగర ఖాన్ ప్రదేశం

నిరుపయోగంగా నగర్ ఖాన్ ప్రదేశం ..

ప్రజాశక్తి - ఎఎస్‌పేట ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఖాజా నాయబ్ రసూల్, దొరసానమ్మ వెలసి ఉన్న ఎఎస్‌పేట దర్గా పరిధిలో నగర ఖాన్ ప్రదేశం నిరుపయోగంగా ఉంది. ఈ ప్రదేశం ఇటీవల చెత్తాచెదారంతో నిండిపోయింది. మందు బాబులు, అసాంఘిక కార్యమ్రాలకు అడ్డాగా మారింది. ఈ నేపథ్యంలో వక్ఫ్ బోర్డు చైర్మన్ అజీజ్, ఇతర ఉన్నతాది.కారుల, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి స్పందించాలని కోరుతున్నారు. నగారా ఖాన్ ప్రదేశం పట్ల కొంచెం శ్రద్ధ వహించాలని కోరుతున్నారు.

1762 సంవత్సరంలో నిర్మించిన కోనేరు..

మసీదు చరిత్ర..

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఖాజా నాయబ్ రసూల్, దొరసానమ్మ వెలసియున్న ఏఎస్ పేటలో 1762వ సంవత్సరంలో కాజా నాయబ్ రసూల్ వారు ఆత్మకూరు నియోజకవర్గంలోని ఎఎస్‌పేట గ్రామంలో తిరుగుతుండగా ఒకచోట ఒక పుట్టలో నుండి సుగంధములు వెదజల్లుతుంటాయి. దీన్ని గమనించి, ఒక గడ్డపారతో ఆ పుట్టను తవ్వేను. వెంటనే ఆ పుట్ట నుంచి స్వచ్ఛమగు జలములతో ఒక నీటి బుగ్గ పెళ్ళిబికెను. ఆ దశ్యాన్ని చూసి ఆ ప్రదేశమే తనకు నివాసయోగ్యమైనదని నిర్ణయించుకుని, ఆ పుట్ట దగ్గర ఒక బావిని తవ్వించవలెనని నిర్ణయించుకున్నారు. ఆ బావిని తవ్వుటకు ఉదయగిరి పట్టణానికి పయనం అయిపోయి నవాబు వారికి ఆ వార్త మెరిగించి తనతో, కొంతమంది కూలీలను పంపాలని కోరారు. ఉదయగిరి నవాబు గర్వంతో సమాధానం ఇవ్వలేదు. అదంతా గమనించిన వెంకటప్పను కూలీల పెద్ద, నాయబ్ రసూల్ మహనీయుని కోరిక నెరవేర్చదలచి, శరవేగమున ఏఎస్ పేటకు వచ్చి నాయబ్ రసూల్ తో నీ మహిమలు మా నవాబుకు తెలియదు అని జవాబు చెప్పారు. మీరు చెప్పిన ప్రకారం నాతోటి కూలీలను వెంటబెట్టుకుని వచ్చి బావి పనులు చేస్తానని సమాధానం చెప్పెను. మరుసటి రోజు నుంచి బావి పనులు ప్రారంభించెను. వెంకటప్ప కూలివాడినను భగవద్భక్తుడు. సాయంకాలం అయిన తర్వాత నా అభిరుచలు వారి దగ్గరకు వెళ్లి, కూలీలకు భత్యమియ్యాలని కోరాడు. అనంతరం నాయబ్

రసూల్ భక్తుడా ప్రతిరోజూ మీ పని ముగిసిన వెంటనే సాయంకాలం, దగ్గరలోని బీరా పేరు నాకు వెళ్లి ఇసుక కుప్పలు పెట్టుకోమని చెప్పారు. మీ కష్టమర్లకు తగిన ప్రతిఫలం అల్లా వారు మీకు ప్రసాదించగలరని నుడివి వారిని ఆశ్వీరధించి పంపెను. స్వామి వారు చెప్పిన విధంగా బీరా పేరుకు వెళ్లి ప్రార్ధనలు చేసి ఇసుక కుప్పలలో వారి వారికి తగిన ప్రతిఫలం దొరికేను. అందరూ ఆశ్చర్య చితులై ఆ డబ్బులు తీసుకుని భోజనాలకు వినియోగించ సాగిరి. అలా పూర్తయినదే ఏఎస్ పేట దర్గా ప్రాంతంలోని కోనేరు (బావి). అదేవిధంగా స్వామి వారు మసీదు పనిని కూడా యథాప్రకారం నిర్మించారు.

ఎఎస్ పేట గ్రామాభివృద్ధికి సహకరించండి..

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఖాజా నాయబ్ రసూల్ , అమ్మాజాన్ (దొరసానమ్మ) వెలసియున్న ఏఎస్ పేటలో మెయిన్ రోడ్డు ఇటీవల భారీ ఆక్రమణకు గురైంది. డబల్ రోడ్డు గా ఉండాల్సినటువంటి ఆర్ అండ్ బి రోడ్డు విచ్చలవిడి ఆక్రమణల వల్ల సింగల్ రోడ్డు గా మారింది. దీంతో దర్గాకు వస్తున్నటువంటి యాత్రికులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తుంది. షాపులకు వచ్చే వినియోగదారులు ఎక్కడపడితే అక్కడ వాహనాలను షాపుల ముందుట నిలుపుదల చేసి, దర్గాకు వచ్చే భక్తులకు, గ్రామస్తులకు తీవ్ర ఆటంకం కలిగిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రాంతంలో ఇప్పుడు ఇతర రాష్ట్రాలైన హైదరాబాదు, కర్ణాటక, చెన్నయ్, కేరళ తదితర ప్రాంతాల నుంచి భారీ వాహనాల సైతం ఈ ప్రాంతానికి రానున్న దొరసానమ్మ, కాజా నాయబ్ రసూల్ గంధాన్ని పురస్కరించుకుని భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటున్న ఇలాంటి ప్రదేశంలో ఆర్ అండ్ బి అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు.

గతంలో సర్వే మార్కింగ్ మాత్రమే ఇచ్చి చేతులు దులిపేసుకున్న పరిస్థితి వల్ల ఇలాంటి దయనీయ పరిస్థితుల్లో ఉందని, ఇక్కడైనా ఉన్నతాధికారులు ఈ విషయాన్ని గమనించి రోడ్డును వెడల్పు చేసి, పేటలో ఉన్నటువంటి సమస్యల పట్ల ఒకింత శ్రద్ధ వహించాలి. ఆక్రమణలను తొలగించాలని సంబంధిత అధికారులు చర్యలు తీసుకునే విధంగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ మాత్యులు ఆత్మకూరు నియోజకవర్గం లోని ఒక మండల మైనటువంటి పేట దర్గా పట్ల శ్రద్ధ వహించాలని కోరుకుంటున్నారు.

జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్ర మైన ఎఎస్‌పేట దర్గా

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

ఏ ఎస్ పేట దర్గా ఎపిలోని నెల్లూరు జిల్లా నుండి 55 కిలోమీటర్ల దూరంలో ఆత్మకూరు తాలూకా నుండి 12 కిలోమీటర్ల దూరంలో ఉన్న రహమతాబాద్ షరీఫ్ గ్రామంలో ప్రస్తుతం ఏఎస్పేట అని కూడా పిలుస్తారు. ఈ ప్రదేశం హైదరాబాద్, చెన్నయ్, బెంగళూరు వంటి ప్రధాన నగరాలకు రోడ్డు మార్గం ద్వారా బాగా అనుసంధానించబడి ఉంది. 1747 నుంచి 1750, హిజ్రీ శకం1161 నుంచి 64 లో ఈ గ్రామాన్ని హజరత్ ఖాజా రహమతుల్లా స్థాపించి, అపార చరిత్రను సృష్టించి పెట్టారు. రహ్మాదాబాదును తన జాగీర్ కు కేంద్ర స్థానం చేసుకుని, నలువైపులా మరో 10 గ్రామాలను స్థాపించి, జనరంజకంగా పాలించినట్లు చారిత్రక ఆధారాలు ఉన్నాయి. వారి కాలంలో నిర్మించబడిన కట్టడాలు అనేకం నేటికిని చెక్కుచెదరక ఇక్కడ దర్శనమిస్తాయి.

మెరుగైన వసతులు కల్పించాలని భక్తుల ఆవేదన..

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఖాజా నాయబ్ రసూల్, దొరసాన మ్మ వెలసి ఉన్న ఏఎస్ పేటలో 252వ గంధ మహోత్సవాన్ని పురస్కరించుకొని, 26వ తేదీ మంగళవారం మహిళా భక్తుల కోసం ఏడాదికోసారి నిర్వహించే కార్యక్రమానికి నలుమూలల నుంచి మహిళా భక్తులు విరివిగా వస్తారు. రాత్రి 11 గంటల నుంచి ప్రారంభమైన సందల్మాలి కార్యక్రమం ఆరంభంలో భారీ వర్షం కురవడంతో, గంటల తరబడి స్వామి అమ్మవారి దర్శనం కోసం తడిసి ముద్దవ్వడం జరిగింది. ఇలా జరగడానికి ప్రధాన కారణం దర్గా అధికారులేనని వారికి అవగాహన లోపం వల్ల నానా అవస్థలు పడ్డామని భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ముందస్తుగా షామియాలను ఏర్పాటు చేసి ఉంటే మేము ఇలా తడిసి ఉండే వారం కాదన్నారు. రానున్న రోజుల్లో దొరసానమ్మ గంథం, నాయబ్ రసూల్ గంథం పురస్కరించుకొని ఉన్నతాధికారులు, వక్ఫ్ బోర్డు వారు ఖచ్చితంగా మెరుగైన ఏర్పాటు చేయాలని, ఆవేదన వ్యక్తం చేశారు.

భారీ వర్షానికి పట్టలు కప్పుతున్న దృశ్యం

దర్గాలో నిత్య అన్నదానం..

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఖాజా నాయబ్ రసూల్ , దొరసానమ్మ వెలసి ఉన్న ఎఎస్‌పేట దర్గా ప్రాంతంలోని లంగర్ ఖానా (నిత్య అన్నదాన సత్రం)లో దర్గాకు వచ్చే భక్తులకు మధ్యాహ్నం, సాయంత్రం సమయంలో ప్రతిరోజూ అన్నదానం జరుగుతుంది. అన్నదాన సత్రంలో దర్గాకు వచ్చే వేలాది మంది భక్తులు వారి వారి శక్తి కొలది కానుకలను సమర్పిస్తారు. అన్నదానానికి వారి సహాయ సహకారాలు కల్పిస్తుంటారు. దర్గా పరిసర ప్రాంతాల్లో వివిధ అనారోగ్య కారణాలతో పేదరికంలో ఉన్నటువంటి వారు సైతందర్గా ప్రాంతంలోని స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని, అక్కడ రెండు పూటలా భోంచేస్తూ, వారి వారి అనారోగ్య సమస్యలను బాగు చేసుకున్నంత తర్వాత వారి గమ్యస్థానానికి వెళుతూ ఉంటారు.

అన్నదానానికి వెళుతున్న భక్తులు

సోమశిల, కండలేరు జలాశయాల్లో 100 టిఎంసిల నీటి నిల్వలు

- జిల్లా సాగునీటి రంగంలో ఇది నూతన అధ్యాయం
- మొదటి, రెండు పంటలకు పుష్కలంగా నీరు ఇచ్చాం
- నదుల అనుసంధానికి సీఎం బృహత్తర ప్రణాళిక
- భవిష్యత్తు తరాలకు సమృద్ధిగా నీటిని అందించడమే ప్రధాన లక్ష్యం
- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్

జిల్లాలో ఎన్నడూ లేని విధంగా రెండో పంటకు నీళ్ల ఇచ్చిన తర్వాత కూడా సుమారు 100 టిఎంసిల నీరు నిల్వ ఉండడం నెల్లూరుజిల్లా సాగునీటి రంగంలో ఒక నూతన అధ్యాయమని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. నెల్లూరు సంతపేటలోని క్యాంపు కార్యాలయంలో జిల్లాలోని జలాశయాల్లో నీటి నిల్వల పరిస్థితిపై ఆయన మాట్లాడారు. ప్రస్తుతం జిల్లాలోని ప్రధాన జలశయాలైన సోమశిల, కండలేరు జలాశయాల్లో సుమారు 90 నుంచి 100 టీఎంసీల సమృద్ధి నీటి నిల్వలతో కళకళలాడుతున్నాయని చెప్పారు. ఇది రైతాంగానికి, జిల్లా ప్రజలకు శుభపరిణామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి సంవత్సరంలో చేపట్టిన సమర్ధవంతమైన సాగునీటి నిర్వహణ వలన నేడు జిల్లాలో సమృద్ధిగా నీటి నిల్వలు అందుబాటులో వున్నట్లు మంత్రి వివరించారు. దాదాపు ఉమ్మడి నెల్లూరు జిల్లాతో పాటు సత్యవేడు, శ్రీకాళహస్తిని కలుపుకొని మొదటిపంటకు దాదాపు ఆరు లక్షల ఎకరాలకు నీళ్లిచ్చినట్లు చెప్పారు. సోమశిల, తెలుగు గంగ ప్రాజెక్టుల్లో మొదటి పంట తరువాత కూడా రెండవ పంటకు నీళ్ల అందించినా ఇంకా మిగులు నీళ్ల ఉన్నాయన్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా సత్యవేడు శ్రీకాళహస్తి కలిపి రెండోపంటకు ఐదు లక్షల 24 వేల ఎకరాలకు, ఒక్క నెల్లూరు జిల్లాలో దాదాపు నాలుగు లక్షల ఎకరాలకు రెండో పంటకు నీళ్ల ఇచ్చినట్లు చెప్పారు. రెండో పంట చివరి దశకు వచ్చిందన్న మంత్రి, మరో 20 రోజుల్లో వరి కోతలు మొదలవుతున్నాయని చెప్పారు. సోమశిల జలాశయంలో 59 టీఎంసీలు, కండలేరు, తెలుగు గంగలో 35 టీఎంసీల నీళ్ల నిల్వ వున్నట్లు చెప్పారు. ఒక్క చుక్క నీరు కూడా వృధా కాకుండా, ప్రతి పంటకు నీరు అందించడమే ప్రధాన లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. రైతన్నలు కూడా ప్రతి నీటి చుక్కను ఉపయోగించుకోవాలి గాని అనవసరంగా వృధా చేయకూడదని మంత్రి విజ్ఞప్తి చేశారు. సముద్రంలోకి ఒక్క చుక్క నీరు కూడా వృధాగా పోకూడదని ప్రాజెక్ట్ లు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఈ వర్షాకాలంలో వచ్చే వర్షాల వల్ల ఈ రిజర్వాయర్లు అన్ని సమృద్ధిగా నీటిని నింపడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. కృష్ణ, గోదావరి, పెన్నా నదుల అనుసంధానం చేసి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడమే ప్రధాన లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక బృహత్తర ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. నదుల అనుసంధానికి దాదాపు 84 వేల కోట్ల రూపాయల నదుల అనుసంధానానికి ఖర్చవుతుందన్నారు. సరిహద్దు రాష్ట్రాలతో కూడా నీటి ప్రాజెక్టుల విషయమై సీఎం చర్చిస్తున్నారని మంత్రి చెప్పారు. అతి త్వరలోనే కేంద్ర ప్రభుత్వ సహకారంతో పోలవరం పూర్తవుతుందన్నారు. త్వరలోనే బనకచర్ల ప్రాజెక్టు కూడా వినియోగంలోకి వస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన సంవత్సర కాలంలోనే హంద్రీనీవా ప్రాజెక్టు పూర్తి చేయడం జరిగిందన్నారు. భవిష్యత్ తరాలకు సమృద్ధిగా నీరు అందించాలని దృఢ సంకల్పంతో పనిచేస్తున్నామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సోమశిల ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ కేశవచౌదరి, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పి-4తో పేదల జీవితాల్లో వెలుగులు

- ఆర్‌డిఒ భూమిరెడ్డి పావని

ప్రజాశక్తి-మర్రిపాడు

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పి-4 (పబ్లిక్ పీపుల్ ప్రయివేట్ పార్ట్నర్ షిప్) పథకాన్ని ఆత్మకూరు రెవిన్యూ డివిజన్ పరిధిలో దాతలు, పేదల మధ్య అనుసంధాన కర్తగా నూటికి నూరు శాతం ఆచరణ సాధ్యం చేసి పేదల జీవితాల్లో సమూలమైన మార్పులు తెచ్చేందుకు ఆర్‌డిఒ పావని చేస్తున్న కృషిని డివిజన్ పరిధిలోని ప్రజలు హర్షిస్తున్నారు. పి4 పథకంతో పేదరికాన్ని రూపుమాపి అసమానతలు లేని సమాజాన్ని తీసుకు వచ్చేందుకు ముఖ్యమంత్రి ఈ పథకాన్ని తలపెట్టారు. ఈ పథకం కింద సమాజంలో ధనవంతులు పేదకుటుంబాలను దత్తత తీసుకొని వారిని సామాజికంగా అభివృద్ధి పదంలో నడిపి వారి జీవితాలను ఆర్థికంగా వృద్ధిలోకి తీసుకు వచ్చి పసిడి వెలుగులు నింపడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశం. అందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నతాధికారులకు ఈ పథకం అమలు బాధ్యతలను అప్పగించింది. పి4 పథకాన్ని విజయవంతం చేయుట ద్వారా ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చి ముఖ్యమంత్రి తనపై పెట్టుకున్న నమ్మకాన్ని విజయవంతం చేయాలని ముఖ్యమంత్రి సంకల్పాన్ని నెరవేర్చందుకు ఉన్నతాధికారుల ఆదేశాలను అమలుపరుచుట ద్వారా ఆత్మకూరు రెవిన్యూ డివిజన్ కు పి4 అమలులో తగిన గుర్తింపు తీసుకు వచ్చేందుకు ఆర్‌డిఒ పావని ప్రణాళికాబద్ధంగా చేస్తున్న కృషిని డివిజన్ ప్రజానీకం కొనియాడుతున్నారు. పి4 పథకాన్ని విజయవంతం చేసి డివిజన్ లో పేదవారికి బంగారు కుటుంబాల కింద ఔత్సాహికులకు దత్తత ఇప్పించి కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసేందుకు ఆర్డీఓ ప్రత్యేక శ్రద్ధ కనపరిచారు. జిల్లా లోని మిగతా రెవిన్యూ డివిజన్ల కంటే ఆత్మకూరు డివిజన్ ఈ పథకంలో నూటికి నూరు శాతం విజయవంతమై పి4తో తగిన గుర్తింపు తీసుకు వచ్చేందుకు ఆర్‌డిఒ చేస్తున్న కృషి విజయవంతం కావాలని డివిజన్‌లోని ప్రజానీకం అభిలసిస్తున్నారు. పేదరికం లేని సమాజాన్ని సఫలం చేసేందుకు ముఖ్యమంత్రి చేస్తున్న కృషి ఫలప్రథమై ఆత్మకూరు రెవిన్యూ డివిజన్ పరిధిలో పేద ప్రజలకు మేలు చేకూరడం హర్షనీయమని అందుకు ఆర్‌డిఒ ప్రత్యేక చొరవ తీసుకొని ముందుకు సాగుతున్న తీరు ఆదర్శ ప్రాయమని డివిజన్‌లోని అన్ని శాఖల అధికారులు అభిప్రాయ పడుతున్నారు. ఏదేమైనా ఆర్‌డిఒ ప్రత్యేక శ్రద్ధతో పథకం వంద శాతం విజయవంతానికి చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతం కావాలని ఆశిద్దాం.

ప్రవాస భారతీయుల ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-మర్రిపాడు

స్థానిక జిల్లా ప్రపరిషత్ హైస్కూల్‌లో శంకర్ నేత్రాలయ చెన్నై, కొర్రపాటి కుమార రాజా చౌదరి, సుశీలమ్మల సౌజన్యంతో ఇ మెడ్ ఈవెంట్ సంస్థ దాతలు గడ్డిపాటి సుధీర్, ప్రియాచౌదరి, లాస్య లక్ష్మి ఆధ్వర్యంలో ఉచితకంటి వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెట్ట ప్రాంతంలో కుమార్ రాజా చౌదరి ఉపాధ్యాయుడుగా, సుశీలమ్మ వైద్య సేవలో ఉన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని పేద ప్రజలకు ఉచితంగా సేవలు అందించాలనే సంకల్పంతో శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. స్థానిక ఎంఎల్ఎ, మంత్రి ఆనం రామానారాయణ రెడ్డిని ఆహ్వానించగా మానియోజకవర్గం తప్పక వస్తాను అనడంతో సంతోషం వ్యక్తం చేశారు. జూలై 16న ప్రారంభమైన వైద్య శిబిరం 24వ తేదీతో ముగిసింది. ఉచిత వైద్య శిబిరంలో 16వందల మందికి స్క్రీనింగ్ పరీక్షలు చేయగా 160 మందికి నేత్రాలయ వైద్యులు డాక్టర్ గజేంద్ర కుమార్ వర్మ విజయవంతంగా కంటి ఆపరేషన్లు చేసి అద్దాలు, మందులు పంపిణీ చేశారు. మరో 140మందికి చేయాల్సి ఉండగా వారికి పలు రకాల ఆరోగ్య సమస్యలు ఉండడంతో వారికి చెన్నైలో ఉచితంగా ఆపరేషన్లు చేస్తామన్నారు. మిగిలిన వారికి అవసరం మేరకు అద్దాలు పంపిణీ చేస్తామని తెలియజేశారు. వైద్య శిబిరానికి వచ్చిన ప్రతిఒక్కరికీ భోజన వసతి కల్పించారు. వచ్చే ఏడాది జూలై లేదా ఆగస్టు నెలలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామని నిర్వాహకులు సుధీర్ తెలిపారు. ఉచిత వైద్య శిబిరానికి సహకరించిన తహశీల్దార్, ఎంపిడిఒ స్థానికులు గంగవరపు శ్రీధర్ నాయుడు, ప్రసాద్ నాయుడు, ముప్పాళ్ళ వెంకట్‌చౌదరి, నరేష్, మౌలాలి, స్థానికి ఉపాధ్యాయ సిబ్బంది, శంకర్ నేత్రాలయ వైద్య సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

గిరిజనుల సంక్షేమానికి చర్యలు

ప్రజాశక్తి -నెల్లూరు సంక్షేమం

గిరిజనుల సంక్షేమం, వారి ఆర్థిక అభివృద్ధి గురించి సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ (యానాదులు) ప్రాజెక్టు అధికారి బి.మల్లికార్జున్ రెడ్డి మాట్లాడారు. నెల్లూరు జిల్లాలతో పాటు ఆరు జిల్లాలకు ప్రాజెక్ట్ డైరెక్టర్గా ఉన్నారన్నారు. నెల్లూరు జిల్లా వ్యాప్తంగా గిరిజనులు 2.5 లక్షల మంది ఉన్నారన్నారు. వారికి ఆధార్ కార్డులు లేకపోవడం వలన ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. ఇందుకుగానూ జిల్లాలో ఏప్రిల్ 1వ తేదీ నుండి ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేసి ఇప్పటివరకు 9 వారాల్లో 38 మండలాల గారు 4500 మందికి ఆధార్ నమోదు చేయించామన్నారు. రెండో విడతగా సెప్టెంబర్ 1వ తేదీ నుండి మొదలు పెడతామన్నారు. ట్రైకార్ ద్వారా రూ.9 కోట్ల నిధులతో 700 మందికి వాహనాలు, దుకాణాలు ఇచ్చే ప్రతిపాదన పెట్టామన్నారు. ఐదు కోట్ల నిధులతో కావలి కేంద్రంగా బాలికల రెసిడెన్షియల్ పాఠశాల భవనం నిర్మించామన్నారు. స్కాలర్షిప్ నిధులు రూ.4.10కోట్లు మంజూరయ్యాయఅన్నారు. గిరిజనులు ఆర్థికంగా వృద్ధి చెందాలనే ప్రక్రియలో భాగంగా వారికి చేపలు పట్టే వలలు, కుట్టు మిషన్లు, డీఎస్సీ స్కిల్ ట్రైనింగ్, ఎంబ్రాయిడరీ యంత్రాలు, జనపనార సంచులు తయారీ యంత్రాలు ఇచ్చారన్నారు. జిల్లాలో 36 హాస్టల్స్కి రూ.1.5కోట్లు భవనాల మరమ్మతులకు ప్రతిపాదన పెట్టామన్నారు. యానాదులకు 61 వేల కుటుంబాలకు ఉచిత విద్యుత్ సదుపాయం కల్పించామన్నారు. జిల్లాలో 19 రెసిడెన్షియల్ మరియు 16 ప్రీ ప్రైమరీ పాఠశాలలో 3500 మంది పిల్లలు ఉన్నారు అన్నారు. గిరిజనుల మహిళలు ఆర్థికంగా స్థిరపడే దిశగా వారికి కుట్టు మిషన్లు జనపనార సంచులు తయారీ యంత్రాలు డేటా ఎంట్రీ వంటివి నేర్పిస్తున్నామన్నారు.

గిరిజనులు గ్రామాల వారీగా వలస వెళ్లే ఆచారానికి స్వస్తి చెప్పి ఒకే గ్రామాన్ని ఎంచుకొని అన్ని గుర్తింపు కార్డులు పొంది ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలలో లబ్ధిదారులు కావాలన్నారు. కాలువ గట్ల మీద, పొలాల గట్లపై నివసించే వారికి పట్టా స్థలాలు ఇచ్చి ఇల్లు కట్టించే దిశగా పనిచేస్తున్నామన్నారు.

మరుగుదొడ్లు లేని మర్రిపాడు బస్టాండ్ సెంటర్

మరుగుదొడ్లు లేక ఇక్కట్లు.. అవస్థల్లో ప్రయాణికులు..

ప్రజాశక్తి మర్రిపాడు

నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే నెల్లూరు - ముంబై జాతీయ రహదారిపై మర్రిపాడు నాలుగు రోడ్ల కూడలిలో ప్రయాణికులకు మరుగుదొడ్లు లేకపోవడంతో ప్రయాణికులతో పాటు స్థానిక మహిళా వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నెల్లూరు - ముంబై జాతీయ రహదారి కావడంతో నిత్యం వందలాదివాహనాలు రద్దీగా తిరుగుతుంటాయి. మండలం చుట్టుపక్కల గ్రామాలు, మండల కేంద్రానికి అధిక సంఖ్యలో మహిళలు వస్తుండడంతో అవస్థలు పడుతున్నారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న వ్యాపార దుకాణాలు అభివృద్ధి చెందుతున్నాయి గానీ దుకాణాలలో వస్తువులు కొనుగోలు కు వచ్చిన మహిళలు, ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు మూత్ర విసర్జన చేయాలంటే నరకయాతన అనుభవించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రతిరోజు రాత్రి పగలు కర్నూలు అనంతపురం గుంతకల్లు కడప జిల్లాల నుండి నెల్లూరు మద్రాస్ కు ప్రత్యేకంగా బస్సులు వస్తుంటాయి. ఆ సమయంలో బస్టాండ్ కూడలిలో బస్సులు నిలిపినప్పుడు సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ప్రయాణికులు మూత్ర మల విసర్జన చేయాలంటే మరుగుదొడ్లు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిరు వ్యాపారాలు చేసే మహిళలు ప్రయాణికులు అధికారులకు చెప్పిన చలనం లేదు. పాలకులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. మండల స్థాయి అధికారులు నాలుగు రోడ్ల కూడలిలో మరుగుదొడ్ల నిర్మాణానికి సహకరిస్తే గ్రామ పంచాయతీ మరుగుదొడ్ల పరిరక్షణ పరిశుభ్రత బాధ్యత తీసుకుంటూ ప్రయాణికుల అవసరాలను తీర్చేందుకు కృషి చేస్తుందన్నారు. బస్సులు నిలిచే చోట బస్ షెల్టర్ లేకపోవడంతో ఎండలకు, వర్షాకాలం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రయాణికులు తమ ప్రాంతాలకు వెళ్లే బస్సులు వచ్చే వరకు దుకాణాలు ముందు నిల్చొని అవస్థలు పడుతున్నామని ప్రయాణికులు వాపోతున్నారు.

ఖాజా నాయబ్ రసూల్ వారి పాదాలు, బురుజు దర్శనీయ ప్రదేశాలు..

కొండపైనున్న బురుజు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఖాజా నాయబ్ రసూల్ అమ్మాజాన్ వెలసియున్న ఏఎస్ పేటలో దర్గాలోని స్వామివారిని దర్శించిన అనంతరం పర్యాటకులకు కొండపైన గల తిప్ప పైన బురుజు, స్వామి వారి పాదాలు, దర్శనీయ ప్రదేశాలు. ఇక్కడకు దొరసానమ్మ గంథం, కాజా నాయబ్ రసూల్ గంథ మహోత్సవాలకు వచ్చే భక్తులు అనంతరం ఈ ప్రాంతాలకు వెళ్లి దర్శించుకోవడం ఆనవాయితీ. ఈ ప్రదేశం పైనుంచి చూస్తే చుట్టుపక్కల ఉన్నటువంటి గ్రామాలన్ని, పక్కనే ఉన్న చెరువు పర్యాటకులకు ఆహ్లాదకరంగా కనిపిస్తాయి.

స్వామివారి పాదాలు బయట చిత్రం

45వ
వార్షికోత్సవ శుభాకాంక్షలు
Prajasakti Telugu Daily
ప్రజాశక్తికి
శుభాకాంక్షలు
వ్యవస్థ మార్పు కోసం ..
అభ్యుదయ సమాజ నిర్మాణం కోసం..
అక్షర సత్యాలతో.. ఆశయ సాధనలో..
అక్షర సమరం సాగిస్తూ.. నేడు
45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
ప్రజాశక్తి దినపత్రికకు శుభాకాంక్షలు
Sk. ఖాదర్ మస్తాన్, A.E.E.,
పంచాయతి రాజ్ - ఆత్మకూరు

శుభాకాంక్షలు
45వ
Prajasakti Telugu Daily
ప్రతి అక్షరం..
ప్రజల పక్షం.. నినాదంతో
ప్రజా సమస్యల పరిష్కారం కోసం
అను నిత్యం అక్షర సమరం సాగిస్తున్న
ప్రజాశక్తి దినపత్రికకు 45వ
వార్షికోత్సవ
శుభాకాంక్షలు
కె.అనిల్ కుమార్
తహాశీల్దార్
మండల తహాశీల్దార్ వారి కార్యాలయ సిబ్బంది
విఆర్ఓ లు మరియు విఆర్ఎ లు - ఎ.ఎస్.పేట

ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
45వ
Prajasakti Telugu Daily
ప్రతి అక్షరం - ప్రజల పక్షమై ! ప్రతివాదం - ప్రజాహితమై !!
ప్రతిక్షణం - ప్రజా కోణంగా !!! ప్రగతి బాట సాగుతున్న
ప్రజాశక్తి దినపత్రికకు
45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
ఎం.వి.జానకిరామ్
మండల విద్యాశాఖాధికారి-1, సంగం.
బి.మల్లయ్య
మండల విద్యాశాఖాధికారి-2, సంగం.

ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
45వ
వార్షికోత్సవ
శుభాకాంక్షలు
ప్రముఖ అభ్యుదయ పత్రిక ప్రజాశక్తి దినపత్రిక
ప్రగతిపథంలో ముందుకు సాగాలని కోరుకుంటూ..
ప్రజాశక్తి దినపత్రిక కు విలేకర్లకు మరియు సిబ్బందికి
45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
డా॥ ఎస్.కె.ఖాజామియ్యా
సీనియర్ టిడిపి నాయకులు, ఎ.ఎస్.పేట
డా॥ ఎస్.కె.సిరాజ్ - షేక్.షర్మిల
ఆత్మకూరు ఎఎంసి డైరెక్టర్, ఎ.ఎస్.పేట
షేక్.సద్దాం హుస్సేన్ - షేక్.ఆయేషా
ఎంబిఎ., తెలుగు యువత నాయకులు, ఎ.ఎస్.పేట


ప్రజాశక్తికి
శుభాకాంక్షలు
45వ
Prajasakti Telugu Daily
అభ్యుదయ వాదులకు ఆశాకిరణంగా..
ప్రజాతంత్రవాదులకు ఆలంబనగా..
ప్రతి నిత్యం అవినీతిపై అక్షర పోరాటం సాగిస్తున్న
ప్రజాశక్తి దినపత్రికకు
45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
పి.ప్రసన్నకుమారి
ఎంపిడిఓ
మండల పరిషత్
వారి కార్యాలయ సిబ్బంది
ఎ.ఎస్.పేట

ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
45వ
వార్షికోత్సవ
శుభాకాంక్షలు
సమాజ శ్రేయస్సు కోసం నిరంతరంగా
అక్షర సమరం సాగిస్తున్న
"ప్రజాశక్తి" దినపత్రికకు
45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
యు.మన్మధరావు, ఎ.ఇ.,
ఎ.పి.ఎస్.పి.డి.సి.ఎల్.
ఎస్.శ్రీనివాసులు, జె.ఇ.,
ఎ.పి.ఎస్.పి.డి.సి.ఎల్.
ఎ.పి.ఎస్.పి.డి.సి.ఎల్. మండల సిబ్బంది - సంగం

ప్రజాశక్తికి శుభాకాంక్షలు
ప్రజాశక్తి
45
వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల
పక్షం అను నినాదంతో..
అక్షర సమరం సాగిస్తూ..
ప్రజాభిమానాన్ని సంపాదించుకున్న..
ప్రజాశక్తి దినపత్రికకు
45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
మండల తహాశీల్దార్ వారి కార్యాలయ సిబ్బంది
ఆత్మకూరు

ప్రజాశక్తికి
శుభాకాంక్షలు
45th
Anniversary
Prajasakti Telugu Daily
ప్రజాతంత్ర వాదులకు - ప్రగతి బాసటగా
అభ్యుదయ వాదులకు - అరుణ కిరణంగా
ప్రతివాదం.. ప్రజా హితమై ప్రగతి పథాన సాగుతున్న
ప్రజాశక్తి దినపత్రికకు
45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
మండల యానిమల్ హస్బెండరీ అసిస్టెంట్లు
ఎ.ఎస్.పేట